జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 3 నవంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఏపీలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 21 మందికి కొత్త పోస్టింగ్‌లు
- విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్‌గా మణికంఠ చందోలు
- విజయవాడ సిటీ డీసీపీగా కృష్ణకాంత్ పటేల్
- ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె. శ్రీనివాసరావు నియామకం




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో పలు కీలక విభాగాలకు, జిల్లాలకు కొత్త అధికారులను నియమించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. విశాఖపట్నం సిటీ డిప్యూటీ కమిషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ సిటీ డిప్యూటీ కమిషనర్‌గా కృష్ణకాంత్ పటేల్ నియమితులయ్యారు. సైబర్ క్రైమ్, సీఐడీ ఎస్పీగా అధిరాజ్‌సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె. శ్రీనివాసరావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఈ.జి అశోక్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు మరికొందరికి కూడా కీలక పోస్టింగ్‌లు ఇచ్చారు. విజయవాడ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్‌గా - మిగతా3లో



## పాకిస్థాన్‌లో బాంబులు పేలితే కాంగ్రెస్ ఫ్యామిలీకి నిద్ర ఉండదు

- ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీ ఇంకా కోలుకోలేకపోయాయి
- 'జంగల్‌రాజ్'ను బీహార్ ప్రజలు మర్చిపోలేదు
- ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారు
- మహా కుంభమేళాను ఇరుపార్టీల నేతలు అవమానించారు
- ఓ కాంగ్రెస్ నేత ఛఠ్ పూజను అపహాస్యం చేశారు

# లండన్‌కు సీఎం




- చంద్రబాబు దంపతులకు తెలుగు కుటుంబాల ఆత్మీయ స్వాగతం
- వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు
- లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం
- నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు
- సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు
- హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం
- ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలనుఅందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను




ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.




# ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం

- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్
- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన సీఎంఎస్033- 5 రాకెట్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో
- మరో ఘనత సాధించిందన్న ఇస్రో చైర్మన్..!



## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ

- బీహార్‌లోని బెగుసరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ
- మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా
- స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం
- మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగమని వెల్లడి
- వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ

# చంద్రబాబు.. అంత భయమెందుకు?

- 'మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి
- ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు
- జోగిరమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను
- గత 18 నెలలుగా ప్రభుత్వం మీది.. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది
- నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబుగారూ?



**తాడేపల్లి**

మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారని ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగిరమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది.. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని - మిగతా3లో



నకిలీ మద్యం కేసు

# వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్ అరెస్టు

**జోగి రమేష్ ప్రోద్బలంతో నకిలీ మద్యం తయారీ**

**జనార్ధనరావు వాంగ్మూలం - జోగి రమేష్ అరెస్టు**

**ఇబ్రహీంపట్నం**

నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌ను అరెస్ట్ చేశారు. జోగి రమేష్ పాత్ర గురించి స్పష్టమైన ఆధారాలు సేకరించిన తర్వాత సిట్ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆయనను అరెస్టు చేశారు. నకిలీ మద్యం కేసులో ఏవన్‌గా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు, ఆయన సోదరుడు జగన్మోహన్‌రావును పోలీసులు 7 రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. విచారణలో జోగి పాత్రపై జనార్ధన్‌రావు కీలక విషయాలు వెల్లడించారు. జోగి రమేష్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేసినట్లు కేసులో ఏవన్‌గా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. తనకు 3 కోట్ల రూపాయలు సాయం చేస్తానని హామీ ఇచ్చారని సిట్ విచారణలో చెప్పారు. ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ పెట్టుకోవచ్చని ఆశ చూపారని అందుకే జోగి రమష్ మాటల్ని నమ్మి ఈ దందాలోకి దిగినట్లు జనార్ధనరావు వాంగ్మూలం ఇచ్చారు. అంతకుముందు అరెస్టు తర్వాత వీడియో - మిగతా3లో




## హింసను సహించే ప్రసక్తే లేదు

- బిహార్ ఘటనపై ఈసీ
- రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ నిర్వహిస్తాం
- ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని బిహార్ ఓటర్లకు విజ్ఞప్తి
- 'బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలను సహించే ప్రసక్తే లేదు.

# పాకిస్థాన్‌లో బాంబులు పేలితే కాంగ్రెస్ ఫ్యామిలీకి నిద్ర ఉండదు

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీ ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగల్‌రాజ్'ను బీహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని విమర్శించారు. ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదని, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదని, కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి



మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుందని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారని మోదీ చెప్పారు. మహా కుంభమేళాను ఇరుపార్టీల నేతలు అవమానించారని, ఓ కాంగ్రెస్ నేత ఛఠ్ పూజను అపహాస్యం చేశారని, ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయలేనంతగా గుణపాఠం నేర్పాలి ఓటర్లను కోరారు. జాతీయ భద్రతకు, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. వన్ ర్యాంక్ వన్ పెన్షన్‌ను అమలు చేస్తున్నామని, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని చెప్పారు. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశామని, ఆపరేషన్ సిందూర్ రూపంలో దాన్ని నెరవేర్చామని ప్రధాని అన్నారు. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైందని విమర్శించారు. ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తావిస్తూ.. 1984లో దాదాపు ఇదే సమయంలో ఢిల్లీలో సిక్కులను ఊచకోత కోశారని, ఆ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదని, దోషులను ప్రోత్సహిస్తోందని అన్నారు.

# తొలిసారి అమెరికాకు సిరియా అధ్యక్షుడు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షరా మధ్య భేటీ ముహూర్తం ఖరారైంది. నవంబర్ 10వ తేదీన డొనాల్డ్ ట్రంప్‌ను సిరియా తాత్కాలిక అధ్యక్షుడు ఆల్ షరా వాషింగ్టన్‌లో కలవనున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. సిరియా అధ్యక్షుడు అధికారికంగా అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు రావడం ఇదే తొలిసారి. అంతకుముందు ఎప్పుడూ సిరియా అధ్యక్షుడికి అమెరికా నుంచి అధికారిక ఆహ్వానం అందలేదు. దీనికి కారణం వారి మధ్య ఉన్న శత్రుత్వమే. ఇరుదేశాల మధ్య గతంలో అగ్గిపుల్ల వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు దేశాల మధ్య శాంతి ఒప్పందాలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. దీనిలో భాగంగానే తమ శత్రు దేశమైన సిరియాకు ఆహ్వానం పంపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో అమెరికా-సిరియాల సంబంధాలు తీవ్ర ఉద్రిక్తంగా ఉండేవి. సిరియాలోని అంతర్గత యుద్ధం, ఉగ్రవాద సంస్థల ప్రాబల్యం, మానవ హక్కుల ఉల్లంఘనలకు సిరియా పాల్పడుతోందని అమెరికా విమర్శలు చేస్తూ వచ్చింది. ఆ క్రమంలోనే ఆ దేశంపై కఠినపై ఆంక్షలు విధించింది అమెరికా. అయితే తాజా పరిస్థితుల నేపథ్యంలో సిరియాను తమ దారికి తెచ్చుకోవాలనే యోచనలో ఉన్నారు ట్రంప్. అందులో భాగంగానే సిరియా అధ్యక్ష పదవిలో ఉన్న అల్ షరాకు ఆహ్వానం వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ భేటీపై



ప్రపంచ దేశాలు దృష్టి సారించాయి. ప్రధానంగా ఇజ్రాయిల్, ఇరాన్, రష్యా వంటి తదితర దేశాలు ఈ భేటీని నిశితంగా గమనించే అవకాశం ఉంది.

**25 ఏళ్లలో తొలిసారి..**

ఈ ఏడాది మే నెలలో సౌదీ అరేబియాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్-షారా భేటీ అయ్యారు. ఇది 25 ఏళ్లలో అమెరికా, సిరియాల మధ్య జరిగిన మొదటి సమావేశం. ఈ సమావేశం తరువాత సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు ట్రంప్.

# ఘర్షణలతో బిజీగా ఉంచాలనేది భారత్ వ్యూహం

భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్గాన్‌తో ఘర్షణల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై నిందలు మోపారు. ఘర్షణలతో తమను బిజీగా ఉంచాలనే వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆరోపించారు. అఫ్గాన్ తో ఘర్షణల విషయంపై ఖవాజా పదే పదే భారత్‌పై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, తుర్కియే చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే, తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ



వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయటపెడతామన్నారు. ఇంతకు ముందు కూడా భారత్ తరఫున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తమ దేశంలో అఫ్గాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే.. దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. వీటి మధ్య సయోధ్య కుదిర్చేందుకు తుర్కియే, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి. నవంబరు 6న ఇరుదేశాల మధ్య మరోసారి చర్చలు జరగనున్నాయి.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ

**జెరూసలేం:** హెజ్‌బొల్లా ,హమాస్‌లపై ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పటికే ఈ మిలిటెంట్ సంస్థల అగ్రనేతలను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈక్రమంలోనే హెజ్‌బొల్లాకు చెందిన రద్వాన్ ఫోర్స్‌పై ఐడీఎఫ్ దాడికి దిగింది. ఈ దాడిలో రద్వాన్ ఫోర్స్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఒకరు హెజ్‌బొల్లాకు ఆయుధాల సరఫరా, ఉగ్రవాద మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించినట్టు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ దాడి శనివారం రాత్రి రమాన్ ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఉత్తర కమాండ్ ఆధ్వర్యంలో వైమానిక దళాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. రద్వాన్ ఫోర్స్ ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాయి. ఐడీఎఫ్ ఆపరేషన్‌పై ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలాంట్ స్పందించారు. హెజ్‌బొల్లా నిప్పుతో చెలగాటం ఆడుతోంది. వారు మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. గత ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణ జరగాలి. హెజ్‌బొల్లా తన ఆయుధాలను సమర్పించి, దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి వెళ్లిపోవాలని లెబనాన్ ప్రభుత్వం ఆదేశించింది. కానీ ఆ సంస్థ అలాచేయడం లేదు. కాల్పులకు తెగబడుతోంది. దీనికి ప్రతిగా మేము మా దాడులను కొనసాగిస్తాం. అవసరమైతే మరింత



ముమ్మరంగా స్పందిస్తాం. ఇజ్రాయెల్ తన భద్రతా చర్యలను గరిష్ఠ స్థాయిలో కొనసాగిస్తుంది. ఉత్తర ప్రాంత నివాసితులకు ముప్పు కలిగించే ప్రయత్నాలను మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము' అని ఆయన హెచ్చరించారు

## సూపర్ మార్కెట్‌లో భారీ పేలుడు.. 23 మంది మృతి

మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు సంభవిం చింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 12 మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్‌మార్కెట్‌లో ఈ ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని.. ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ఎక్స్



ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సోతో మాట్లాడినట్లు తెలిపారు. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని పంపించాలని అంతర్గత వ్యవహారాల కార్యదర్శి రోసా ఐసెలా రోడ్రిగ్జ్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయోగించిన సీఎంఎస్03 ప్రయోగం విజయవంతమైంది. బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. సీఎంఎస్-03 సమాచార ఉపగ్రహం బరువు 4410 కిలోలు. ఇప్పటి వరకు భారత్ ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో అన్నింటికంటే ఇదే అతిపెద్దది కావడం విశేషం. ఏపీలోని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు రాకెట్‌ను ఇస్రో నింగిలోకి పంపింది. దాదాపు అరగంటకుపైగా ప్రయోగించిన రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టినట్లుగా ఇస్రో ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రయోగం విజయవంతం అవడంపై ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ శాస్త్రవేత్తలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు. విజయంలో కీలకపాత్ర పోషించిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించిందని తెలిపారు. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషితోనే ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంలో దిగడంతో ఎల్‌వీఎం3 భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టిందని.. నేడు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా మళ్లీ విజయాన్ని సాధించిందన్నారు. ఈ మిషన్ కోసం రాకెట్ పనితీరుతో పాటు పేలోడ్ సామర్థ్యాన్ని పెంచాల్సి వచ్చిందన్నారు. ఈ శాటిలైట్ మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహమని.. దాదాపు 15 సంవత్సరాలు సేవలు అందించేలా రూపొందించామన్నారు. ఈ ఉపగ్రహం సరికొత్త సాంకేతిక టెక్నాలజీతో రూపొందించామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అద్భుతమైన ఉదాహరణ అని.. ఆత్మనిర్భర్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోందని చెప్పారు. అన్నారు. కీలకమైన, సంక్లిష్టమైన ఉపగ్రహాన్ని తయారు చేసిన శాస్త్రవేత్తలు, సిబ్బంది బృందాన్ని తెలుపుతున్నానన్నారు. ప్రయోగ సమయంలో కఠినమైన, సవాల్‌తో కూడుకున్నదని.. వాతావరణం అంతగా సహకరించలేదన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ అభినందించేందుకు ఉన్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నానన్నారు.

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, "ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి" అని పేర్కొన్నారు. "ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## హింసను సహించే ప్రసక్తే లేదు

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల జన్ సురాజ్ కార్యకర్త హత్యకు గురైన ఘటన నేపథ్యంలో ఎన్నికల సంఘం స్పందించింది. హింసను సహించేది లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని బిహార్ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. "బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలను సహించే ప్రసక్తే లేదు. శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం. ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లందరికీ అవకాశం లభిస్తుంది. శాంతి భద్రతల నడుమ పోలింగ్ జరుగుతుంది" అని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1216/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V Greater Mumbai Region, Mumbai, viz.

Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 0-07 gunta (847 sq. yards) comprising of Survey No. 74 of Upperpally Village, Rajendranagar Mandal, Ranga District, Hyderabad, Andhra Pradesh (now Telangana) purchased from Shri. S. Mallesh & 2 Ors. for consideration of Rs. 1,08,67,500/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of publication of this notice. If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

# బాబు ఎలాంటి వ్యక్తి అనేది ఎల్లో మీడియాకు తెలుసు

**తాడేపల్లి:** మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు అని ఆరోపించారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అని తెలిపారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ అని చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కాశీ బుగ్గ ప్రమాద మృతులకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలి. ఆలయం ప్రైవేటు వారిదంటూ తప్పించుకోవాలనుకుంటే కుదరదు. వేల మంది భక్తులు ఆలయానికి వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది?. వీటికి సమాధానం చెప్పకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తామంటే జనం సహించరు. మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు?. డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబుకు కొత్త కాదు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే జోగి రమేష్ అరెస్టు. నకిలీ మద్యం గురించి మాట్లాడినందుకు జోగిని అరెస్టు చేశారు. ప్రతి మూడు



సీసాల్లో ఒకటి నకిలీ మద్యమే. డైవర్షన్ బాబు.. చంద్రబాబు. ప్రజలను కాపాడటానికి అధికారంలోకి వచ్చారా? లేక డైవర్షన్ రాజకీయాలు చేయడానికా?. జయచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు, పీఏలను ఎందుకు వదిలేశారు?. జనార్ధనే నకిలీ మద్యం కేసు నిందితుడు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగింది. దాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. అమెరికాకు కూడా తెలియని టెక్నాలజీ నా దగ్గర ఉందనే చంద్రబాబు నకిలీ మద్యం తయారవుతున్న విషయం తెలియలేదా?.

**టెక్నాలజీ ఏది బాబూ?**

కాశీబుగ్గలో జనం తొక్కిసలాట గురించి నీ టెక్నాలజీ ముందే చెప్పలేదా చంద్రబాబు?. తిరుపతి తొక్కిసలాటలో భక్తులు చనిపోతే మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారు?. సింహాచలం, కాశీబుగ్గ ఘటనలు ప్రభుత్వ వైఫల్యాలే. చంద్రబాబు లండన్ ఎందుకు వెళ్లారో ప్రజలకు ఎందుకు చెప్పలేదు?. మొదట అధికారిక పర్యటన అన్నారు, ఇప్పుడు వ్యక్తిగత పర్యటన అని అంటున్నారు. చంద్రబాబు వ్యక్తిగత పనులు ఏం ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. తుపాను కంట్రోల్ చేశానని చెప్పుకున్న చంద్రబాబు మరి ఎనిమిది మంది ఎలా చనిపోయారో చెప్పాలి.

**అందుకే ఎల్లో మీడియా జాకీలు..**

వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్లయితే నష్టం తగ్గేది. పంట నష్టం అంచనాలు సాయంత్రానికే తెలిసేవి. ఎకరానికి లక్ష రూపాయల చొప్పున నష్టం జరిగింది. దానిపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు?. రైతులను ఆదుకోకుండా తుపాను వారియర్స్‌కు సత్కారం అంటూ మరొక ఈవెంట్ చేశారు. వైఎస్ జగన్ పాలనలో ఒక్క హిందూ ఆలయంలో ఇలాంటి దుర్ఘటన జరిగిందా?. చంద్రబాబు పాలనా దక్షుడు కాదని ఎల్లో మీడియాకు కూడా తెలుసు. కానీ, ఆయన సీఎంగా ఉంటేనే వాటాలు పంచుకోవచ్చని ఎల్లో మీడియా జాకీలు వేస్తోంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఏపీలో అసలు ప్రభుత్వం ఉందా?

**శ్రీకాకుళం:** కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరమని.. మా పార్టీ తరపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని.. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చాక 17 నెలల్లో తొక్కిసలాట జరగడం ఇది మూడోసారి.. ప్రతీ శనివారం కాశీబుగ్గ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారు. అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది" అని బొత్స నిలదీశారు. "చంద్రబాబు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఘటనకు ముందురోజే సమాచారం ఇచ్చానని ఆలయ ధర్మకర్త చెప్పారు. కాశీబుగ్గలో స్థానిక పోలీసులు ఏం చేస్తున్నారు?.కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి.. ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడాలి. తిరుపతి, సింహాచలం ఘటనల్లో ఎవరి మీద చర్యలు తీసుకున్నారు?. పోలీసులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా..?. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా?" అంటూ బొత్స ప్రశ్నించారు. సనాతన ధర్మం అని పెద్ద పెద్ద మాటలు చెప్తారు. బయటకు చెప్పే మాటలు వేరు.. చేష్టలు వేరు.. దేవుడికి కూడా కోపం ఉంది. అందుకే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. సమగ్ర విచారణ జరపాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరక్కుండా చూడాలి. ప్రభుత్వ పెద్దలు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి. సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి. నిమిత్తమాత్రులం అంటే కుదరదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. నష్ట పరిహారం రూ. 25 లక్షలు ఇవ్వాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి: సీదిరి**

సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం



కారణంగా కాశీబుగ్గ తొక్కిసలాట జరిగింది. మహిళలే అధికంగా చనిపోయారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాధితులకు ప్రాథమిక వైద్య సహాయం అందించాం.. ఈరోజు వైఎస్సార్‌సీపీ నేతలు అందరం కలిసి బాధితులను పరామర్శించాం. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాం..

**రెడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?: కన్నబాబు**

కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. కాశీబుగ్గ ఘటన కలిచివేసింది.. క్షతగాత్రులంతా నిరుపేదలు. నిమితమాత్రుల మంటూ బాబు వైరాగ్యం ప్రదర్శిస్తున్నాడు. ప్రైవేట్ ఆలయం అని మాట్లాడుతున్నారు. ఆసుపత్రులను ప్రైవేటుకు ఇచ్చినట్టు.. ఆలయాలను కూడా ప్రైవేటుకు ఇస్తున్నామని చెప్పండి. సినిమా హీరోయిన్ వస్తే రోప్ పార్టీ వేసి భద్రత ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు భద్రత ఇవ్వలేదు. ఆలయాల్లో భద్రత కోసం ప్రభుత్వం దగ్గర ప్రణాళిక ఉందా.? రెడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?. ఇది ప్రైవేట్ ఆలయం అంటున్నారు.. తిరుపతి, సింహాచలంలో జరిగిన ఘటన మాటెంటి..? కాశీబుగ్గలో జరిగింది ప్రైవేట్ ఘటన కాదు.. ప్రభుత్వం బాధ్యత వహించాలి. కష్టం అంటే జగన్ ముందుంటారు.

# వాహనాలకు ప్రాణం పోస్తున్న మాయాబజార్
# ప్రధానమంత్రి సందర్శించిన మార్కెట్ ఇది!

మాయాబజార్ అనే పేరు వినగానే చాలామందికి సినిమా గుర్తుకు వస్తుంది. అయితే గుంటూరు వాసులకు మాత్రం ఓ ప్రత్యేకమైన మార్కెట్? గుర్తుకు వస్తుంది. ఈ ప్రాంతం గుంటూరులోనే కాదు, రాష్ట్ర సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా కూడా పేరొందింది. గుంటూరు నగరంలో ఎవరిని అడిగినా "మాయాబజార్ ఎక్కడ?" అని ప్రశ్నిస్తే, వారు ఒక్క క్షణంలోనే చిరునామా చెప్పగలరు. ఇంతగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతం వెనుక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. సుమారు 70 ఏళ్ల క్రితం గుంటూరు నగర నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతం చిన్న, పెద్ద వాహనాల విడిభాగాల మార్కెట్‌గా ఉండేది. ఆ కాలంలో లారీలు, కార్లు, జీపులు వంటి వాహనాలను విడదీసి వాటి భాగాలను తక్కువ ధరలకు అమ్మేవారు. ఎవరికీ పనికిరాని పాత వాహనాలు, ప్రమాదానికి గురైన వాహనాలు ఇక్కడికి తీసుకువచ్చేవారు. ఆటోమొబైల్ సాంకేతిక పరిజ్ఞానం పెద్దగా అందుబాటులో లేని రోజుల్లోనే ఇక్కడి మెకానిక్‌లు తమ అనుభవం, తెలివితో వాటికి కొత్త రూపు తెచ్చేవారు. ఈ ప్రాంతంలో దాదాపు అన్ని రకాల విడిభాగాలు దొరకడం వల్ల చుట్టుపక్కల జిల్లాల నుంచే కాక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వాహన యజమానులు ఇక్కడికి వచ్చి మరమ్మతులు చేయించుకునేవారు. మాయాబజార్‌లో దొరకని వాహన భాగం ఉండదని చెప్పేవారు. ఒకవైపు నైపుణ్యంతో కూడిన మెకానిక్‌ల శ్రమ, మరోవైపు చౌక ధరలకు లభించే విడిభాగాలు ఈ మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. అప్పట్లో ద్విచక్ర వాహనాల చోరీలు కూడా ఈ ప్రాంతం చుట్టుపక్కల విస్తృతంగా జరిగేవి. చోరీ చేసిన వాహనాలను కొంతమంది దొంగలు ఇక్కడ అమ్మేవారని పెద్దలు చెబుతారు. చోరీ చేసిన వాహనాలను క్షణాల్లో విడదీసి, వాటి భాగాలను వేరు వేరు దుకాణాల్లో తక్కువ ధరలకు విక్రయించేవారు. ఈ



కారణంగా జిల్లాలో ఎక్కడైనా వాహన చోరీ జరిగితే, పోలీసులు ముందుగా మాయాబజార్‌కి వెళ్లి విచారణ ప్రారంభించేవారు. 1960 ప్రాంతంలో ఈ మార్కెట్‌కు "మాయాబజార్" అనే పేరు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు. ఇక పనికిరానిదని అనుకునే వాహనానికి సైతం ఇక్కడి మెకానిక్‌లు రిపేర్ చేసేవారు. అందుకే ప్రజలు ఈ ప్రదేశాన్ని "మాయాబజార్" అని పిలవడం మొదలుపెట్టారు. ఈ పేరు గుంటూరువాసుల హృదయాల్లో స్థిరపడింది. 1965లో అప్పటి ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, కాంగ్రెస్ అగ్రనేత కామరాజ్ నాడార్ గుంటూరుకు వచ్చినప్పుడు, స్థానిక ప్రముఖులు వారికి మాయాబజార్ గురించి వివరించారు. ఆసక్తి కలిగిన లాల్‌బహదూర్ శాస్త్రి, కామరాజ్‌నాడార్ ఆ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించారు. ఆ సందర్శన సందర్భంగా ఈ బజార్‌కు "లాల్‌బహదూర్ ఓల్డ్ మోటార్ పార్ట్స్ మార్కెట్ (ఎల్‌బీ మార్కెట్)" అని పేరు పెట్టారు. అయినప్పటికీ ప్రజల నోట మాత్రం "మాయాబజార్" అనే పేరు మారలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ మార్కెట్ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ప్రస్తుతం ఇక్కడ దాదాపు 200కి పైగా దుకాణాలు ఉన్నాయి. ప్రతి దుకాణంలో ఆటోమొబైల్ మెకానిక్‌లు, విడిభాగాల వ్యాపారులు పని చేస్తున్నారు. 600కుపైగా కుటుంబాలు ఈ మార్కెట్‌పై ఆధారపడి జీవిస్తున్నాయి. కాలం మారినా, సాంకేతికత అభివృద్ధి చెందినా, మాయాబజార్ తన గుర్తింపును కోల్పోలేదు. ఇప్పటికీ పలు ప్రాంతాల నుంచి వ్యాపారులు, వాహన యజమానులు గుంటూరులోని ఈ ప్రాంతానికి వస్తూనే ఉన్నారు. వాహనాల మరమ్మతులు, పాత భాగాల కొనుగోలు, కొత్త మోడళ్ల రూపకల్పన ఇలా పలు పనులు ఇక్కడ జరుగుతాయి. తద్వారా స్థానికులకు ఉపాధి దొరుకుతోంది.

## ఏపీలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు..

-మొదటిపేజీ తరువాయి

షేక్ షరీన్ బేగం, మహిళల భద్రత విభాగం సీఐడీ ఎస్పీగా వి.రత్న, విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్ రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఆర్.గంగాధర్ రావు, ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్ ఐజీగా టి.పనసారెడ్డి, ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ అసిస్టెంట్ ఐజీగా పి.వెంకటరత్నం నియమితులయ్యారు. డీజీపీ కార్యాలయంలో ట్రైనింగ్ అసిస్టెంట్ ఐజీగా ఎం.సత్తిబాబు, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో రూరల్ డిప్యూటీ కమిషనర్‌గా బి.లక్ష్మీనారాయణ, ఈగల్ ఎస్పీగా కేఎమ్ మహేశ్వర రాజు, ఎన్టీఆర్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ కమిషనర్‌గా కృష్ణ ప్రసన్న బాధ్యతలు చేపట్టనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా, శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పీగా సురన అంకిత మహావీర్, జంగారెడ్డి గూడెం ఏఎస్పీగా ఆర్ సుస్మిత, చింతూరు ఏఎస్పీగా హేమంత్ బొడ్డు, పార్వతీపురం ఏఎస్పీగా మనీషా వంగలరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## నకిలీ మద్యం కేసు
## వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్ అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేసిన జనార్ధనరావు జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం వ్యాపారంలోకి వచ్చినట్లు వెల్లడించారు. వైసీపీ హయాంలోనే, జోగి మంత్రిగా ఉన్న సమయంలోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిఘా పెరగడంతో ఆపేశానని వీడియోలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ ఆదేశాలతో చిత్తూరు జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం దుకాణం నిర్వహణను ప్రారంభించానని, ఒక వేళ పోలీసులు పట్టుకుంటే కూటమి ప్రభుత్వంపై బురద చల్లవచ్చని జోగి రమేష్ తనకు చెప్పారని వెల్లడించారు. జోగి రమేష్ తనకు బెయిల్ కూడా ఇప్పిస్తానని చెప్పారని జనార్ధనరావు వివరించారు. అయితే ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ పట్టుబడటంతో ఆ వెంటనే ఆఫ్రికా వెళ్లిపోయానని చెప్పిన జనార్ధనరావు జోగి రమేష్ పథకం ప్రకారం తన మనుషులతో ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఇదంతా కూటమి ప్రభుత్వం చేయిస్తుందనే ప్రచారం చేశారని, చంద్రబాబుకు చెడ్డపేరు తెచ్చేందుకే ఇలా చేశారని వివరించారు. అదే సమయంలో ఆఫ్రికా వెళ్లే ముందు సెప్టెంబర్ 23న ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు చెప్పడంతో దానికి సంబంధించి సీసీ కెమెరా దృశ్యాలను సిట్ సేకరించింది. ఈ నేపథ్యంలోనే జోగి రమేశ్ ఇంటికి పోలీసులు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే అరెస్టు చేసేందుకు అధికారులు రాగా జోగి రమేష్ రెండు గంటల పాటు డోర్ తీయలేదు. పోలీసుల్ని బయటే నిలువరించారు. ఆ తర్వాత డోర్ బద్దలు కొట్టిన పోలీసులు, జోగి రమేష్‌కు అరెస్టు వారెంట్ ఇచ్చి ఆయన్ని అరెస్టు చేశారు. ఇదే కేసులో జోగి రమేష్ సోదరుడు రాము ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. అరెస్టు తర్వాత విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయానికి జోగి రమేష్‌ను తరలించారు. అక్కడ అధికారులు జోగి రమేష్‌ను ప్రశ్నిస్తున్నారు. ఆయన నుంచి మరిన్ని వివరాలు రాబట్టిన తర్వాత న్యాయమూర్తి ముందు హాజరు పరిచే అవకాశం ఉంది. సిట్ సోదాలు: జోగిరమేష్, ఆయన సోదరుడుజోగి రాము ఇళ్లలో సిట్ సోదాలు చేపట్టింది. ఇబ్రహీంపట్నంలోనిజోగి సోదరుల ఇళ్లలో సిట్‌అధికారులు సోదాలు నిర్వహించి పలు హార్డ్? డిస్క్?లు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## చంద్రబాబు.. అంత భయమెందుకు?

-మొదటిపేజీ తరువాయి



అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మోంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారు.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబుగారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెప్తే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం' అని విమర్శలు చేశారు.

## చంద్రబాబు సర్కార్ మరో డైవర్షన్ డ్రామా: వైఎస్సార్‌సీపీ



**విజయవాడ:** మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య (నాని), అంబటి రాంబాబు, కురసాల కన్నబాబు, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మార్గాని భరత్, టీజేఆర్ సుధాకర్‌బాబు సంయుక్త ప్రకటన విడుదల చేశారు "మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పూర్తిగా అక్రమం. ఇది కేవలం కక్ష సాధింపు చర్య. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్‌ను దురుద్దేశంతోనే ఇరికించారు. కస్టడీలో ఉన్న కేసులో ఏ%-%1 నిందితుడు జనార్ధన్‌రావు ద్వారా జోగి రమేష్ పేరు చెప్పించారు. దానిపై జోగి రమేష్ చేసిన సవాల్, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ సాక్షిగా ఆయన చేసిప ప్రమాణంపై ఇప్పటి వరకు టీడీపీ నేతలు స్పందించలేదు. జోగి రమేష్ కుటుంబాన్ని ఇంకా వెఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు" అంటూ వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. "లేని లిక్కర్ స్కామ్‌లు సృష్టించారు. కల్తీ మద్యం తయారుచేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో, ఆ బురదను వైఎస్సార్‌సీపీకి అంటించే కుట్ర చేస్తున్నారు. కల్తీ మద్యం కేసులో సీబీఐ దర్యాప్తు జోగి రమేష్ కోరారు. దానిపై హైకోర్టులో పిటిషన్ వేశారు. అది విచారణకు రాకముందే జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తొక్కిసలాట.. పలువురి దుర్మరణం. మోంథా తుపాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం. రెండింటి నుంచి డైవర్షన్ కోసమే జోగి రమేష్ అరెస్ట్. కల్తీ మద్యం కేసులో పక్కా ఆధారాలున్నా, కొందరు టీడీపీ నాయకులు అరెస్ట్ లేదు. కేవలం కక్ష సాధింపు కోసమే జోగి రమేష్‌ను ఇరికించి అరెస్టు చేశారు. ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం" అని వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఆపత్కాలంలో ఆసరా ఏది?

తెలుగు రాష్ట్రాలను కంటి మీద కునుకు లేకుండా చేసిన మొంథా తుపాను చివరకు ప్రశాంతంగా ముగిసినా ఎడతెరిపి లేని వర్షాలతో లక్షలాది ఎకరాల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. రెండు చోట్లా నదులూ, వాగులూ, వంకలూ, గెడ్డలూ ఉధృతంగా ప్రవహించి కట్టలు తెంచుకుని జనావాసాలను ముంచెత్తాయి. సముద్రంలో పెను తుపానుగా బలపడి ప్రళయ భీకర రూపంతో భయపెడుతూ వచ్చిన తుపాను, తీరానికి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉండగా ఏర్పడిన 'విండ్ షీర్'(గాలికోత) ధాటికి విచ్ఛిన్నమై శాంతించిందని వాతావరణ నిపుణులంటున్న మాట. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాల్లో 15 లక్షల ఎకరాల్లోని వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో వరి విస్తీర్ణమే 11 లక్షలంటున్నారు. తెలంగాణలో దాదాపు 14 జిల్లాలు మొంథా ప్రభావంతో కుండపోత వర్షాలతో ఇక్కట్లపాలయ్యాయి. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతినటంతో పాటు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం సైతం నీట మునిగింది. ప్రకృతి వైపరీత్యాల ఆనవాళ్లను ముందుగా గుర్తించే సాంకేతికత అందుబాటులో కొచ్చి తుపాను తాకిడి ప్రాంతాల్లోని ప్రజలను సహాయ శిబిరాలకు తరలించటం సులభ మవుతోంది. కానీ అది మాత్రమే సరిపోదు. విపత్తులొస్తే... పంట నష్టం ఏర్పడితే జరగ గల నష్టాన్ని అంచనా వేసుకుని పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీలివ్వాలి. రైతులకు ఆసరాగా నిలిచే 'రైతు భరోసా' వంటి పథకాలుండాలి. ఆర్బీకేలు అన్ని విధాలా సాయపడాలి. పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలుండాలి. ఎన్నో తుపాన్లు చూశానని ఏపీ ముఖ్యమంత్రి స్వోత్కర్షకు పోతున్నారు. నిజమే... ఆయన వచ్చినప్పుడల్లా అయితే తుపాన్లు లేదా కరువు కాటకాలు రివాజైన సంగతి తెలుసు. మరి ఎన్నో తుపాన్లు చూసిన నేతకు ఆపత్కాలంలో అక్కరకొచ్చే ముందస్తు చర్యలు తీసు కోవాలన్న స్పృహ ఎందుకు అడుగంటింది? అంతకుముందు జగన్ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా పథకం అమలు చేశారు. అందువల్ల విపత్తుల బారిన పడిన 54.5 లక్షలమంది రైతులకు రూ. 7,802 కోట్లు బీమా పరిహారం లభించింది. కానీ తన ఏలుబడి మొదల య్యాక బాబు వీటన్నిటినీ ఎలా విస్మరించగలిగారు? ఆర్బీకేలను భ్రష్టుపట్టించారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అటకెక్కాయి. నిరుడూ, ఈ ఏడాదీ ఈ సబ్సిడీల రూపేణా ఒక్క రూపాయి అందించింది లేదు. బాబు సర్కారు నిర్వాకం వల్ల ఇప్పుడు పంట రుణాలు తీసుకున్న 19 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకులు కల్పించిన బీమా సదుపాయం ఉంది. మొంథా వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా 66 లక్షల మంది రైతులు ఏం కావాలి? 'రైతు భరోసా' పేరు మార్చి 'అన్నదాత సుఖీభవ' అన్నారు. పేరేదైతేనేం... ఈ రెండేళ్లలో ప్రతి రైతుకూ ఇంతవరకూ రూ. 40,000 చొప్పున నగదు అందాలి. కానీ ఇచ్చిందెంత? కేవలం రూ.5,000! అనుభవశాలి చేయాల్సిన పనేనా ఇది?! ప్రభుత్వం నుంచి ఏదో రూపేణా సాయం అందుతుంటే, పంటలకు బీమా సదు పాయం ఉంటే, దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందజేస్తే ఇలాంటి కష్టకాలంలో నిండా మునిగిపోయామన్న దిగులు రైతులను ఆవరించేది కాదు. అవన్నీ ఎగ్గొట్టినందుకు దోషిగా నిలబడాల్సింది పోయి రైతులతో ఆయన పరిహాసమాడుతున్నారు. ప్రచార యావ శ్రుతి మించి ఆర్టీజీఎస్ కేంద్రంలో కూర్చుని తుపాను నిలువరించినట్టు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు తిండి, నీళ్లు లేక అలమటిస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలు అసలు చూస్తున్నారా? అక్కడక్కడ తూ తూ మంత్రంగా సాయం చేసి చాటుకోవటం తప్ప బాధితులందరికీ అందజేయాలన్న సంకల్పం ఏదీ? కొన్నిచోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పక్షాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటం కొంత ఊరట. ఎన్టీఆర్ జిల్లాలో ఒక పునరావాస కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ అందించిన ఆహారం తీసుకున్నారన్న కక్షతో అక్కడివారిని టీడీపీ పెత్తందార్లు వెళ్లగొట్టిన వైనం తెలుసా? ఇప్పటికైనా మించిపోయింది లేదు. డబుల్ ఇంజన్ సర్కారని చెప్పుకుంటున్నారు గనుక బాధిత రైతులందరికీ తక్షణ సాయం అందించాలి. నష్టం అంచనాలు పక్కాగా ఉండాలి. నష్టపోయినవారికి సాధ్యమైనంత త్వరగా పూర్తి పరిహారం అందేలా చూడాలి.

# కానరాని మీడియా స్వేచ్ఛ...




ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి '(ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్ఛేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్ధం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్ధిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్ధమే పరమార్ధంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్దం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్దతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# శాశ్వత ప్రణాళికతోనే.. తుపానుకు అడ్డుకట్ట!



తాజా తుపానుకు థాయ్‌లాండ్ దేశం 'మొంథా' అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. అయితే పరిమళాలు వెదజల్లాల్సిన సుమం కుసుమమై జల ప్రళయాన్ని సృష్టించింది.మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలా కుతలం చేసింది. మరోసారి ప్రకృతి తన ఉన్మాదాన్ని ప్రదర్శించింది. బుధవారం తెల్లవారుజామున తీరాన్ని దాటిన ఈ తుపాను పెను విధ్వంసం సృష్టించింది. గంటకు 100 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలులు, కుండపోత వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. తీరప్రాంత ప్రజలు అల్లాడిపోయారు. రోడ్లు, చెరువులు, పంట పొలాలు.. అన్నీ నీటమునిగి పోయాయి. కేవలం కోస్తా జిల్లాల్లోనే భారీ నష్టం సంభవించింది. ఈ తుపాను వల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తీవ్ర దెబ్బ తగిలింది. విస్తారమైన వ్యవసాయ భూములపై పడి ఉన్న పంటలను నాశనం చేసింది. వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికల ప్రకారం, 15 జిల్లాల్లో 1,12,914 హెక్టార్లలో విస్తరించి ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ తుపాను ధాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అత్యంత ప్రభావితమైంది, భారీ వర్షాలు, గాలుల కారణంగా 24,782 హెక్టార్ల పంటలు మునిగిపోయాయి. పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ పొలాల్లో నిలిచిన నీటిని తొలగించే చర్యలను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. బాధిత రైతుల ధృవీకరణ పూర్తయిన తర్వాత రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద పరిహార చర్యలను ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ తుపాను వల్ల మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పంట ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్లలో సరఫరా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'మొంథా ప్రభావం కనీసం రెండు నెలలు కొనసాగుతుందని, ఖచ్చితమైన నష్టం ఇంకా అంచనా వేయనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ అధికారులు 43,000 హెక్టార్లకు పైగా నష్టం వాటిల్లిందని, దాదాపు 83,000 మంది రైతులు ప్రభావితమయ్యారని అంచనా వేశారు మొంథా తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు ప్రాథమిక అంచనా మేరకు రూ.18 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల రోడ్డు రవాణా కూడా దెబ్బతింది. తుపాను ధాటికి దాదాపు 1,632 కి.మీ. రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు త్వరిత గతిన చేపట్టాలి. సబ్సిడీపై విత్తనాలు రసాయన క్రిమిసంహారక మందులు రైతులకు అందించాలి. పంటపొలాల్లో ధ్వంసమైన పంటలను సామూహికంగా యంత్రాలతో తొలగించాలి. శాశ్వత ప్రాతి పదికపై తుపాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు, అలాగే కాల్వల్లో పూడిక కాల్వ చెరువు గట్టుల పటిష్టత కొరకు గ్రామ రైతు సంఘాల సాయంతో చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చెరువుల ఆక్రమణ ఆరికట్టాలి. కాజ్‌వేలు వంతెనలు పటిష్ట పరచాలి. అవసరమైన చోట కొత్తవాటిని నిర్మించాలి. వ్యవసాయ మార్కెట్ యార్డులలో శాశ్వత భవనాలు షెడ్ నిర్మాణాలు చేపట్టాలి. త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టి కేంద్రం నుంచి నిధులు రాబట్టి అన్నదాతకు సహాయం చేయాలి. రాజకీయ లబ్దికి, ప్రచారానికి తావు ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించాలి. తాత్కాలిక ఉప శమనం కంటే శాశ్వత విధివిధానాలవల్ల ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలనూ, ప్రజలను కాపాడిన నాడే సార్ధకత.

# పేదల కాలనీలలో మౌలిక సదుపాయాలకై ఉద్యమిస్తాం



**బద్వేల్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర మహాసభలు కడప నగరం లో డిసెంబర్ 6.7 న జరుగుగుతున్నాయని. ఈ బహాసభలకు ప్రజలు తరలి రావాలని సిపిఐ ఎం ఎల్ బద్వేలు ఏరియా కమిటి సభ్యులు కర్రేటి, బాబు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణం లోని మార్థోమ నగర్ లో ఆ పార్టీ నాయకుల తో కరపత్రాలు విడుదల చేసారు ఈ సందర్భంగా కె, బాబు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో దాదాపు 20 ఏళు ్లగా మార్థోమ నగర్ లో నిరు పెదలు నివశిస్తున్నారని నాటి నుండి నేటి వరకు ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా సరైన రోడ్లు ఇంకా లేని పరిస్థితి ఉందని. బద్వేల్ మున్సిపాలిటి అభివృద్ధికి 130 కోట్లు మంజూరు చేస్తే నామ మాత్రంగా ఖర్చు పెట్టి. మిగతావి తమ కద్దరు చొక్కాల్లో దాచుకున్నారని ఈ మార్థోమ నగర్ లో దాదాపు ప్రజలందరూ సంవత్సరానికి లక్షల రూపాయలు పన్నులు చెల్లి స్తున్నామని మాకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో. నిర్లక్ష ధోరణి ఎందుకని వారు ప్రశ్నించారు సరైన డ్రైనేజి కాలువలు నిర్మించడంలోనూ , రోడ్లు వెయ్యడం లోను,. కంపచెట్లు తొలగించడం లోను, ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని వారు అన్నారు సాయంత్రం 7 దాటితే మార్థోమ నగర్ దాదాపు 50% చీకటే అని. ఎందుకంటే ప్రజలు నివశి స్తున్న దగ్గర వీధిలైట్లు లేవని కాళీ స్థలాలు వున్న చోట్ల వీధి లైట్లు ఉన్నాయనివారు అన్నారు అధికారులు ఈ సమస్యలు పరిష్కరించి ప్రజలపై చిత్త శు ద్ధిని నిరూపించు కోవాలని లేని పక్షంలో సిపిఐ ఎం ఎల్ బరేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజల మౌలిక సదుపాయాల పై ఉద్యమిస్తామని మా ఈ నినాదాన్ని కడపలో జరుగు రాష్ట్ర మహాసభల వేదికగా తీసుకు పోతామణి వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ నాయకులు సామెలు,. బాలుడు , బాబు , ప్రసాద్, చిట్టీ, నవీన్, రాజు, చంటి, సురేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణకై ఉద్యమిద్దాం

భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం భాషా




**అన్నమయ్య జిల్లా నవంబర్ 02 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో ఎన్నికల హామీలో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అందుకు నిర్మాణ కార్మికులంతా ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం భాషా తెలిపారు.ఆదివారం బి కొత్తకోట లో తాపీ మేస్త్రీ, వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ అమలు కాలేదని కారణంగా నిర్మాణ రంగం కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. సంక్షేమ బోర్డు సాధనకోసం కార్మికులు అనేక ఉద్యమ పోరాటాలు ఫలితంగా 2006 లో ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్నారని ,గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును రద్దు చేసి నిర్మాణ కార్మికులను సంక్షేమ పథకాలకు దూరం చేసిందని ఆరోపించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో క్లైములకు నిధులు కేటాయించాలని కోరారు.55 సంవత్సరాలు నిండిన నిర్మాణ కార్మికులకు నెలకు 5000/- పెన్షన్ ఇవ్వాలని కోరారు.కార్మికుల పిల్లలకు విద్య, వైద్య సదుపాయం, స్కాలర్షిప్ అందించాలని కోరారు.సమావేశం అనంతరం తాపీ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ బి కొత్తకోట మండల కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షుడు ఆకుల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు తంబశెట్టి, నందిని బి.శ్రీనివాసులుప్రధాన కార్యదర్శి రామాంజులుసహాయ కార్యదర్శిలు శివశంకర్, వెంకటయ్య కోశాధికారి వెంకటరమణ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అద్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, బాలకృష్ణ, ఖాదర్ భాషా, నాగమ్మ,రెడ్డప్ప, రాము తదితరులు పాల్గొన్నారు

# కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణం

– మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముందుగా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన దురదృష్టకర ఘటనపై గాఢ సంతాపం వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది మహిళలకు దేవుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి అని నిర్లక్ష్యంగా మాట్లాడడం ఆశ్చర్యకరం అని మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబంలో ఇలాంటి ఘటన జరిగి ఉంటే ఆయన ఇలా మాట్లాడేవారు కాదని, ఈ మరణాలకు ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. మృతదేహాలను తీసుకెళ్లే పరిస్థితిలో కూడా హెూమ్ మినిస్టర్ ప్రభుత్వానికి సంబంధం లేదనడం ఏమిటని ప్రశ్నించారు. ఈ దేవాలయం ప్రైవేటు వ్యక్తులదని సంబంధం లేదంటారా అని ప్రశ్నించారు. పోలీస్, మెడికల్, రెవెన్యూ, దేవాదాయ శాఖ వారికి భక్తులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తప్పని సరిగా మనుషులు చనిపోతారని ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ఫ్రీ బస్ సౌకర్యం వల్లనే కార్తీకమాసం రోజు మహిళల అధికంగా ఆలయానికి వచ్చారని, ఫ్రీ బస్ వల్లనే వారు మరణించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హెూమ్ మినిస్టర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు.

# ఐక్యతకు శ్రీకారం చుట్టిగా ఓంకార క్షేత్రం

వైభవంగా కులాలకు అతీతంగా ప్రారంభమైన......

హిందువులందరూ బంధువులం బైక్ ర్యాలీ.....



**గోపవరం నవంబర్ 2( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్)** ఆదివారంనాడు. ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస హిందూ వనభోజనాల కార్యక్రమానికి ముందుగా ఆదివారం ఉదయం 8.30. నిమిషాలకు నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి భారీ స్థాయిలో బైక్ ర్యాలీతో జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు పాడుకుంటూ ఓంకారం జెండాలతో పలువురు హాజరయ్యారు కులాలకు అతీతంగా కలిసి కట్టుగా హిందువులంతా బంధువులం అంటూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన..కె.వి సుబ్బారావు.రామకోటి రాజు.కటారు రామయ్య. అశోక రెడ్డి లతో పాటు పలువురు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని నెల్లూరు రోడ్డు వెంకటేశ్వర స్వామి గుడి నుండి రోడ్డు వెంట భక్తి పాటలతో పాడుకుంటూ జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో మైదుకూరు రోడ్ లోని చెన్నంపల్లె దగ్గర ఓంకార క్షేత్రం వరకు పలువురు కులాల కు అతీతంగా హిందువులు అందరూ బంధువులం అంటూ నినాదాలు చేస్తూ ఓంకార క్షేత్రం వరకు ర్యాలీగా వెళ్లారు. బద్వేల్ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమం మొదలు పెట్టిన కార్యక్రమం ఇదే ప్రథమం. రాబోయే భవిష్యత్తు తరాల వారికి ఒక ఐక్యతను చాటే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఓంకార క్షేత్రం కమిటీ సభ్యులకి ఐక్యతను చాటే హిందువులందరం బంధువులం. అనే ఈ కార్యక్రమాన్ని చూసి బద్వేల్ ప్రాంత ప్రజలు వారికి అభినందనలతో ఆనందం వ్యక్తపరిచారు.

## ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ బివి మోహన్ రెడ్డి జయంతి వేడుకలు



**నందవరం నవంబర్ 02(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ బివి మోహన్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బివి మోహన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి, మండల అధ్యక్షులు కాశీం వలి,లు మాట్లాడుతూ. స్వర్గీయ బివి మోహన్ రెడ్డి భౌతికంగా లేకపోయినా అయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయన్ను ఎప్పటికీ గుర్తు చేస్తూనే ఉంటాయని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి బివి మోహన్ రెడ్డి హయాంలో జరిగిందని, ఇప్పుడు అయన వారసుడు బివి జయ నాగేశ్వర రెడ్డి అదే తరహాలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను సొంత కుటుంబం సభ్యుల కంటే ఎక్కువగా చూసుకునే వారని, అయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, సహకార చైర్మన్ ధర్మపురం గోపాల్,చిన్న రాముడు, ముగతి భార్గవ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయోడిగ్రేడబుల్ కవర్స్ మాత్రమే వాడాలి



**బద్వేల్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్)** పురపాలక సంఘం పరిధిలోని చికెన్,మటన్ షాప్ లను ఆదివారం నాడు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని బయోడిగ్రేడబుల్ కవర్స్ మాత్రమే వాడాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని చికెన్ మటన్ షాప్ నిర్వాహకులకు సూచించారు. నిన్న రెవిన్యూ డివిజనల్ అధికారి వారి సమక్షంలో చెప్పిన విధంగా బయోడీగ్రేడబుల్ కవర్లను వాడటంతో పాటు, పరిశుభ్రతను పాటిస్తున్నారా లేదా అని తనఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## బ్రహ్మయ్య సన్నిధిలో కశోస్తవ మహెూత్సవం



**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 417వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి కలశ స్థాపన మహెూత్సవాన్ని నిర్వహిస్తున్న పూర్వపు పీఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి,వీరభద్రయ్య స్వామి,వీరం బొట్లయ్య స్వామి,దత్తాత్రేయ స్వామి తదితరులు. పెద్దఎత్తున మహిళలు కళశాలతో నడుచుకుంటూ స్వామి వారి మఠం నుండి పార్కులో ఉన్న స్వామి వారి విగ్రహం కు అభిషేకం చేసారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తమిళనాడు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 417 జయంతి మహెూత్సవ సందర్భంగా, ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నివాస వీధి వెనుక భాగంలో ఉన్న యాదవ అన్నదాన సత్రం ఎదురుగా ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తమిళనాడు అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు జయరామన్,సెక్రెటరీ రవిచంద్రన్, ట్రెజరీ సుందరం మరియు కమిటీ సభ్యులు.

## నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్ చింతారెడ్డిపాలెంలో రైతులకు యూరియా పంపిణీ

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



**నవంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కొంతమంది యూరియాపై వదంతులు సృష్టిస్తున్నారు, ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్ లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మరియు సంక్షేమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దూసుకుపోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పంట వేసిన ప్రతి రైతుకు యూరియా అందిస్తాం. పై కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, 12వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు అబ్రహం, నెల్లూరు జిజిహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, చింతారెడ్డిపాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ చింతా ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు మస్తానయ్య, జీవన్ బాబు, టిడిపి నాయకులు అన్నపరెడ్డి సురేష్, తనూజ, ఏసయ్య, చిన్నబాబు, మాలకి, రవి రెడ్డి, నంద, ఆంథోనీ, గున్నం చంద్ర, జస్వంత్, సందీప్, క్రాంతి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ప్రెస్ మీట్

**ఆళ్లగడ్డ నవంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్** శనివారం నాడు సోషల్ మీడియాలో ఇసుక మాఫియా నుంచి కాపాడండి అంటూ వైరల్ అవుతున్న వీడియోకు ఆళ్లగడ్డ మండలం కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడో జమ్మలమడుగు నుండి ఆళ్లగడ్డకు వచ్చి 9 వేల నుండి 10 వేలకు ఇసుక అమ్ముతు ఆళ్లగడ్డ ప్రజలకు అధిక భారం పెడితే చూస్తూ ఊరుకోం, ఆళ్లగడ్డలోనే ఇసుక డంపు ద్వారా 7000 కు ఇసుక ట్రాక్టర్ ఇవ్వడం జరుగుతుందని ప్రజలెవరు బయట నుంచి వచ్చే ఇసుకను తీసుకోవద్దని, హరి కుమార్ రెడ్డి తెలిపారు. జమ్మలమడుగు ప్రొద్దుటూరు వాసులు మళ్లీ ఆళ్లగడ్డకు వచ్చి ఇసుక ఎక్కువ ధరలకు అమ్మితే కచ్చితంగా మళ్ళీ పోలీసులకు పట్టిస్తామని, మీకు ఆళ్లగడ్డలో ఇసుక అమ్మే హక్కు ఎవరు ఇచ్చారని మేము అడుగుతున్నామని జమ్మలమడుగు వాసులు కోవే లకుంట్లకు తీసుకొని వెళ్తే ట్రాక్టర్లను వెనక్కు పంపించారని, ఏదో బతుకుతారో కోసం వచ్చారు కదా అని మేము పోనీలే అనుకుంటే మాపై బురదజల్లే వీడియోలు చేసి కూటమి ప్రభుత్వం కాపాడాలంటూ మాట్లాడుతున్నారు, ఈ వీడియోలు ఎవరు చేపించారో కూడా మాకు తెలుసు త్వరలో వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




ఆళ్లగడ్డ తాలూకాలో ట్రాక్టర్ ఇసుక జీఎస్టీ ట్రాన్స్పోర్ట్ తో కలిపి 7వేలకు దొరుకుతుందని అంతకంటే ఎక్కువగా అమ్మితే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయగలరని ప్రజలందరికీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# బీసీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టు దారుణం

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన డైవర్షన్ కోసమే ఈ అరెస్ట్

బీసీల వ్యతిరేకి కూటమి ప్రభుత్వం – నేట్లపల్లి శివరాం, కడప వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు

**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఆదివారం వైయస్సార్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వైయస్సార్సీపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నేట్లపల్లి శివరాం మాట్లాడుతూ.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పూర్తిగా అక్రమమని అన్నారు. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో బీసీలపై రాజకీయ దాడులు,అక్రమ కేసులు,వేధింపులు నిత్యం జరుగుతున్నాయి. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ ని దురుద్దేశపూర్వకంగా ఇరికించారు. కస్టడీలో ఉన్న ఏ1 నిందితుడు జనార్ధన్‌రావు ద్వారా జోగి రమేష్ పేరు చెప్పించారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రమాణం చేసిన జోగి రమేష్ సవాల్‌పై ఇప్పటికీ స్పందించని టీడీపీ నేతలు! ఇది స్పష్టంగా రాజకీయ ప్రతీకారం అని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం జోగి రమేష్ కుటుంబాన్ని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడం. తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు చేసి లేని లిక్కర్ స్కామ్‌లు సృష్టిస్తున్నారు. కల్తీ మద్యం తయారు చేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో, ఆ బురదను వైయస్సార్‌సీపీపై వేయడానికి కుట్ర చేస్తున్నారు. జోగి రమేష్ సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అది విచారణకు రాకముందే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ దురుద్దేశాన్ని బట్టబయలు చేస్తోంది. కాశిబుగ్గ ఆలయ తొక్కిసలాటలో ప్రజల ప్రాణనష్టం,మొంథా తుపాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం ఇవన్నీ మర్చిపోయేలా డైవర్షన్ సృష్టించేందుకే ఈ అరెస్ట్! కల్తీ మద్యం కేసులో పక్కా ఆధారాలు ఉన్నా ం టీడీపీ నాయకులపై చర్య లేదు. కేవలం ప్రతీకారం కోసం జోగి రమేష్ గారిని అరెస్ట్ చేశారు. ప్రజలతో కలిసి ఈ ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం! వాస్తవానికి నకిలీ మద్యం నిందితులు అందరూ టీడీపీ వారే. కానీ ఇప్పుడు ప్రధాన సూత్రధారులను తప్పించి వైయస్ఆర్ సీపీకి ఆ కేసును అంటగట్టే ప్రయత్నం జరుగుతోంది. సీబీఐ ఎంక్వైరీకి కూడా సిద్దం అన్న జోగి రమేష్ పై అక్రమ కేసు మోపారు. జనార్ధన్ రావు దగ్గర ప్లాన్డ్ కన్ఫెషన్ తీసుకోని ఈ అరెస్ట్ చేశారు. ఇలాంటి అక్రమ అరెస్టులు, కేసులకు భయపడే సమస్యే లేదు.



మా నేతలకు వైయస్ జగన్ అండగా నిలుస్తారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు శాపం

ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోం

వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు రాజశేఖర్

**ప్రజా జ్యోతి తుగ్గలి** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షుడు కడమ కుంట్ల రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే సామాన్య, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాలో మెడికల్ ఏర్పాటు చేయాలని సంకల్పించారన్నారు. మెడికల్ కళాశా లలకు అనుసంధానంగా ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పడతాయిని తెలిపారు. ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు మంచి వైద్యం పొందే అవకాశం ఏర్పడుతుందన్నారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెచ్చిన 17 మెడికల్ కళాశాలలో 7 కళాశాలలు నిర్మా ణం పూర్తి చేసుకొని, 5 కళాశాలలో అడ్మిషన్లు కూడా పూర్తయ్యి, మిగిలిన కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూరే వేసలుబాటు ఉన్నా, చంద్రబాబు ప్రైవేటీ కరణ నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలలో ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తూ, ఇష్టారాజ్యంగా ప్రభుత్వం వ్యవహ రిస్తున్నదని ఆరోపించారు. ప్రజల ఆస్తులు ప్రజలకు చెందాలే తప్ప ప్రైవేట్ వ్యక్తుల పరం కాకూడదన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా, చంద్ర బాబు పట్టించ కోవడం లేదున్నారు. గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన 17 మెడికల్ కాలేజీలలో 10 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నాడని, ప్రైవేటీకరణ చేసే చూస్తూ ఊరుకోమని ప్రజల్లో చైతన్యాన్ని కల్పించి ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రైవేటీకరణ అడ్డు కుంటామని ప్రభుత్వాన్ని



హెచ్చరించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వ మెడలు వంచుతాం

వంకదార పెద్ద.సుబ్బ సత్యనారాయణ

**శిరివెళ్ల నవంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి,ఆళ్ళగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గంగుల – (నాని) రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శిరివెళ్ళ మండల ఆర్యవైశ్య ప్రముఖులు వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్ఆర్‌సీపీ అండగా నిలుస్తుందని కోటి సంతకాల ప్రజా ఉద్యమం ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకునే విధంగా కొనసాగుతోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ ఆదేశాలు మేరకు ఈ నెల 28 న జరగబోయే మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మైపాడు బీచ్ లో ఘోర విషాదం......ముగ్గురు విద్యార్థులు మృతి







**నవంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం, మైపాడు బీచ్ లో విహారయాత్రకు, సముద్ర స్నానానికి వెళ్లిన ముగ్గురు ఇంటర్ విద్యార్థులు మృతి.ఆదివారం సెలవు రోజు కావడంతో కావడంతో ఈతకు వెళ్లిన నెల్లూరు నగరము కోటమిట్టకు చెందిన ఇద్దరు, నారాయణరెడ్డిపేట చెందిన ఒక విద్యార్థి మొత్తం ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు సముద్రంలో మృతి చెందడం జరిగినది. వీరిని స్థానికులు, మెరైన్ పోలీసుల సహాయంతో సముద్రం నుండి వెలుపలకు తీసుకురావడం జరిగినది. ప్రమాదవశాత్తు చనిపోయిన పై ముగ్గురు నెల్లూరు నగరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కళ అరవింద్ నగర్ ప్రాంతంలోని నారాయణ ఇంటర్మీడియట్ కాలేజీలు చెందిన విద్యార్థులుగా గుర్తించారు. ప్రమాద సమాచారాన్ని పోలీసులు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది. మృతి చెందిన విద్యార్థులను హుమాయున్(17), తాజున్(17), ఆదిల్ (17) గా గుర్తించిన పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రధాన వైద్యశాల జిజిహెచ్ కు మృతదేహాలు తరలింపు.

## ‘సర్వేపల్లి’లో మెగా కంటి వైద్య శస్త్ర చికిత్స శిబిరం

పది రోజుల పాటు కొనసాగనున్న క్యాంప్


ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద స్వాతి ఫార్మసీ కళాశాలలో క్యాంప్ ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




**నవంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**శంకరనేత్రాలయం ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్యసేవలు అందించడం అభినందనీయం. చెన్నై నుంచి వచ్చిన నేత్ర వైద్యులు ప్రజలకు ఉచితంగా సేవలందిస్తున్నారు. పది రోజుల పాటు ఈ నేత్ర వైద్యశిబిరం కొనసాగుతుంది. మొదట పరీక్షలు నిర్వహిస్తారు.ఆ తర్వాత అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తారు. ప్రత్యేక వసతులు కలిగిన మొబైల్ సర్జికల్ యూనిట్ లో ఇక్కడే శస్త్రచికిత్సలు చేయడం సంతోషదాయకం. వెంకటాచలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ప్రత్యేక నేత్ర వైద్యశిబిరం కార్యక్రమం చేపట్టిన స్వాతి కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు.

## వీధి కుక్కల స్వైర విహారం.




**కలిగిరి (ప్రజా జ్యోతి):నవంబర్ 02** పట్టించుకోని పంచాయతీ అధికారులు. ఎన్నిసార్లు చిన్నపిల్లల మీద దాడి చేసిన ఇంతవరకు స్పందించని అధికారులు. కలిగిరి మండల వ్యాప్తంగా కుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఆ గ్రామం , ఈ గ్రామం అనే తేడా లేకుండా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు , సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపులు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులను ఎక్కడో ఒక చోట వీధి కుక్కల వెంబడించి , గాయపరిచిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు ఎక్కడా పెద్ద సంఘటన జరగలేదు ఒకవేళ ఏదైనా పెద్ద సంఘటన జరిగినప్పుడే అధికారులు స్పందిస్తారు కావొచ్చు .అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## జోగి రమేష్ అక్రమ అరెస్టు హేయమైన చర్య.



**పోడూరు, నవంబర్2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అక్రమ అరెస్ట్ లు హేయమైన చర్య అని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతుందని మానుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన నాటినుండి వరసుగా ఆలయాల్లో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే ఇది ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యే నని మండిపడ్డారు. ఏంటి ఈ ఘోరాలు అంటూ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు తిట్టడం గమనిస్తున్నామన్నారు. మరోపక్క మొంధా తుఫాన్ టైం లో సహాయం అందక తుఫాన్ బాధితులు ప్రభుత్వ తీరును ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ రెండు అంశాలతో ఈ ఒక్క వారంలోనే ప్రజల్లో మరింతగా కూటమి ప్రభుత్వం పై వచ్చిన వ్యతిరేకతను గుర్తించి ప్రభుత్వం వైఫ్యలయాలను కప్పెట్టే కుట్ర లో భాగంగా చంద్రబాబు నాయుడు ఎపుడూ చేసే విదానంగానే డైవర్షన్ పాలిటిక్స్ చేసి . మాజి మంత్రి జోగి రమేష్ ని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు.వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులపై కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసులు అరెస్టు లను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన మరోసారి గుర్తు చేశారు.ఇటువంటి హేయమైన చర్యలు మనకపోతే గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని హెచ్చరించారు.

# అందరికీ విద్య అందరికీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆవిర్భవించిన

**ఘనంగా డివైఎఫ్ఐ 46 వ ఆవిర్భావ దినోత్సవం**



**గుంతకల్లు నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని హంపిరెడ్డి భవనం నందు డివైఎఫ్ఐ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు వై.శ్రీనివాసులు ,జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980 నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు. అందరికీ విద్యా అందరికీ ఉపాధి అందించాలని లక్ష్యంగా ఆవిర్భవించి దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు.నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తె ఏటా రెండు కోట్ల ఉద్యోగా లు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూత పడే విధానాలు తెచ్చి ఉద్యోగా లు పోయే విధంగా చేసి నిరు ద్యోగాన్ని పెంచుతున్నాడు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,అదానికి దేశా న్ని,దేశసంపదను దోచిపె డుతున్నాడు అన్నారు. విభ జన హామీలు లో ప్రధానమైన కడప,విశాఖ ఉక్కు ను కేంద్రం పూర్తిగా విస్మరించింది అన్నా రు.కడప ఉక్కు, కుద్రేముక్ పరిశ్రమలు వస్తె ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉద్యో గాలు వస్తాయని అన్నారు. తద్వారా రాయలసీమ లో వలసలు తగ్గుతాయని అన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి ఏడాదికి 3000 భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలు కు నోచుకోలేదని అన్నారు. రాబోవు రోజులలో విభజన హామీల సాధన కోసం,ఉద్యోగా ల భర్తీ నోటిఫికేషన్ల కోసం ఎన్నికల హామీల అమలు కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామని ఈ పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చంద్ర,షాషా, వంశీ,రంగా,ఎర్రి స్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం గ్రామంలో రెండవ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం







**గుంతకల్లు నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కసాపురం నందు రెండవ రోజు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. మొదటగా ఉదయం యోగాతో ప్రారంభమై, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణము యందు పరిసరాలు శు భ్రం చేసి,ఆ తరువాత జీఎస్టీ గురించి కసాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వీధి వీధి తిరిగి కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్ల గూర్చి ఇంటింటికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారి ఎన్.నారాయణ, ఎస్ కే పి కళాశాల కామర్స్ విభాగా ధిపతి రాఘవేంద్ర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది పాల్గొన్నారు.

## పులివెందుల 20వ వార్డులో మెడికల్ కాలేజ్ ప్రైవేటుపరంగా మార్పుకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం



**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ అవినాష్ రెడ్డి సాధనలో,వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో, పులివెందుల పట్టణంలోని 20వ వార్డులో, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరంగా మార్చే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వైద్య సేవలను ప్రైవేటు రంగానికి అప్పగించడం పేద విద్యార్థులు మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని పాల్గొన్న నేతలు తెలిపారు. పులివెందుల పట్టణంలో ప్రారంభమైన ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది. సేకరించిన సంతకాలను గవర్నర్‌గారికి సమర్పించి, ప్రభుత్వ ప్రైవేటుపరమైన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా అభిప్రాయాన్ని అధికారికంగా తెలియజేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరికిరెడ్డి వీరారెడ్డి, కొంగనపల్లి ఎద్దుల మారుతి రెడ్డి, ఎద్దుల అర్జున్ రెడ్డి, కొంగనపల్లి విజయ్ కుమార్, కోర విజయభాస్కర్ రెడ్డి, యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి గార్లు పాల్గొని సంతకాల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

**సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర**

**ప్రజా జ్యోతి పత్తికొండ** సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి సీజనల్ వ్యాధుల విష జ్వరాల బారిన పడ్డ కార్మికులను పరామర్శించిన సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణంలో పెరగడం వీటివల్ల రోజువారి కూలీలు వ్యవసాయ పారిశుద్ధ్య కార్మికులు గుజిరి లో పనిచేసే కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అపరిశుభ్రమైనటువంటి ఏరియాలో పనిచేయడం వల్ల ఇలాంటి విష జ్వరాల వల్ల దోమకాటుకు గురవడం జరుగుతుందని పత్తికొండ ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కూడా అందిస్తున్నారని వెంటనే ఎలాంటి జ్వరం వచ్చిన ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి అన్ని పరీక్షలు చేయించుకుని వాటికి తగ్గ వైద్యం తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. అలాగే వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి గుల్కోస్ లాంటివి వారికి అందజేయాలని తెలియజేశారు.

# గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 10 వేల పుట్టమన్ను శివలింగాలతో ప్రత్యేక పూజలు.





**రుద్రవరం నవంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల కేంద్రానికి సమీపంలో గల నల్లమల్ల పర్వత శ్రేణులలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక మాసం ద్వాదశి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10 వేలకు పైగా పుట్టమన్ను శివలింగాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, సుమారు 200 మందికి పైగా మహిళలు తొలుత పుట్టకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఆ మట్టిని సేకరించారు. అనంతరం ఆ పుట్టమన్నుతో చిన్న చిన్న శివలింగాలను తయారు చేసి, వాటికి ప్రత్యేక పూజలు చేసి, భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. పుట్టమన్ను శివలింగాల పూజానంతరం, భక్తులు ఉత్సాహంగా లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహించారు. అలాగే అమ్మవారికి వడిబియ్యం సమర్పణ, మరియు అన్నదానం కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నల్లగట్ల వెంకటేశ్వర్లు, పసుపుల వీరయ్య, కృష్ణం లోకేష్, ఎల్లంపల్లి చంద్ర, కానాల నరసింహులు, మౌలాలి రెడ్డి, మేడ భరత్ కుమార్, లింగం వెంకటరంగనాయకులు, నల్లగట్ల వెంకట సత్యనారాయణ, పెరుమాళ్ళ నరసింహయ్య, కేసి నరసింహులు తదితరులతో పాటు రుద్రవరం మరియు మండలం పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

## భారత మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కీర్తి శేషులు డాక్టర్ జానమద్ది హనుమ శాస్త్రి శత జయంతోత్సవం సందర్భంగా శ్రీ జానుమద్ది స్మారక సాహిత్య మరియు గ్రంథాలయ సేవ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ ఉపరాష్ట్రపతి "పద్మ విభూషణ్" ముప్పవరపు వెంకయ్య నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి.

## తుఫాన్ బాధితులకు ప్రభుత్వం సహాయక హస్తం సవరపాలెంలో సాయం పంపిణీ



**అమలాపురం నవంబర్ 2 ప్రజా జ్యోతి ప్రతినిధి** అమలాపురం మండలంలోని సవరపాలెం గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. మొత్తం 16 బాధిత కుటుంబాలకు రూ.44 వేల ఆర్థిక సహాయం మరియు అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సత్తి నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామంలోని వీఆర్వో రాజేష్, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, ఎంపీటీసీ సభ్యులు, ఉప సర్పంచ్, ఏఎంసీ వైస్ చైర్మన్, గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు ప్రజలు పాల్గొన్నారు.ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పంచదార అందజేశారు. తుఫాన్ ప్రభావంతో కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించిన ఈ సాయం ఊరికి కొంత ఉపశమనం కలిగించిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయచోటి నవంబర్ 02 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో జీవో కాలనీ వాస్తవ్యులు లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,షేక్ అయేషా గారి కుమారుడు షేక్ అద్నాన్ 2వ పుట్టిన రోజు సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు రీజినల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ ,షేక్ అయేషా దంపతులు మాట్లాడుతూ ఈ రోజు మా కుమారుడు అద్నాన్ 2వ పుట్టిన రోజు సందర్భంగా మా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరనాథ్ రెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ వి.నారాయణ రెడ్డి,షేక్ పకిర్ సాబ్,ఫరూక్,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగిరమేష్ అక్రమ అరెస్టును జగ్గంపేట వైసీపీ ఇన్చార్జి మాజీ మంత్రి తోట నరసింహంతీవ్రంగా ఖండించారు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఈ రాష్ట్రంలో కుటీర పరిశ్రమలాగా నకిలీమద్యం టిడిపి నాయకుల కనుసన్ననలలో ఏరులై పారుతోందని అన్నారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ మద్యం పై నోరు మెదపని ప్రభుత్వం, బీసీ నేతైన జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేయటంపై ధ్వజమెత్తారు. నిన్నటి రోజున శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ప్రభుత్వం వైఫల్యం, భద్రతా వైఫల్యం వల్ల 9 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తుందని దీనినిరాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.మొన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మిధున్ రెడ్డి, ఈరోజు బీసీ నేత జోగి రమేష్ అక్రమ అరెస్టుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్ని అక్రమ అరెస్టు చేసినా భయపడే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు రైతులను, ఆదుకోకుండా పట్టించుకోకుండా మీకు మీరు సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. మీరు చేసే అక్రమ పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే మీరు తగిన మూల్యం చెల్లించుకుంటారని ప్రభుత్వం పై నిప్పులు చెరిజి

## సముద్రం ఉధృతంగా ఉంది కార్తీకమాసంలో బీచ్‌లకు ప్రవేశం లేదు



**బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావంతో సముద్రం ఉధృతంగా మారింది. తీరప్రాంతాల్లో సముద్రం కోతకు గురై ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు తెలిపారు.కార్తీకమాసం సందర్భంగా భక్తులు సముద్ర స్నానాల కోసం పెద్ద ఎత్తున రావడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, అందువలన నిజాంపట్నం, దిండిపరిశావారిపాలెం, నక్షత్రనగర్ బీచ్‌ల వద్దకు ప్రజలను అనుమతించరని తెలిపారు.ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇచ్చిన సూచనలు పాటించాలి. సముద్రం వద్దకు వెళ్లడం, ఫోటోలు తీయడం, ఈత కొట్టడం చేయరాదని పోలీసులు హెచ్చరించారు.

## ఆమదాలవలస మున్సిపాలిటీ లో ఘనంగా కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఆముదాలవలస మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం , సత్యనారాయణ స్వామి ఆలయం ,లక్ష్మి నారాయణస్వామి ఆలయంలో కార్తీకమాస ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు వేకువ జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు.ఆముదాలవలస పురపాలక , ఆమదాలవలస మండలం పరిసర గ్రామ భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# అయ్యప్ప స్వామికి ఇత్తడి పడి సమర్పించిన ఆళ్ల బ్రదర్స్




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మండలంలోని జగపతినగరం గ్రామంలో భక్తి భావంతో భక్తులు ముందుకొస్తున్నారు. సోమరాజుపేట మహిళా మండలి పైన ఏర్పాటు చేసిన మండపంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి గ్రామానికి చెందిన భక్తులు స్వర్గీయ ఆళ్ళ కనకరావు కుమారులు ఆళ్ల శ్రీమన్నారాయణ మూర్తి, ఆళ్ల నానాజీ సోదరులు స్వామివారికి ప్రత్యేకంగా 18 మెట్ల ఇత్తడి పడి సమర్పించడం విశేషం. అదే విధంగా బుద్ధ లలితా శివ శంకర్, మద్దాల దుర్గా ప్రసాద్, పెనగంటి అప్పారావు, మద్దాల చిన్న స్వామి కలిసి స్వామివారికి పంచలోహ విగ్రహాలు సమర్పించారు. అదే విధంగా పడి పైన దీపారాధనకు 36 కుందులను కోతల సత్యనారాయణ అందజేశారు. జగపతినగరం రామాలయం నుండి ప్రారంభమైన భక్తి ఊరేగింపు ఘనంగా సాగింది. ఇత్తడి పడి మరియు విగ్రహాలను ప్రధాన రోడ్డుపై భక్తుల హర్షధ్వానాల మధ్య, స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషల మధ్య ఊరేగించి, అయ్యప్ప మండపానికి తీసుకువెళ్లి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ "అయ్యప్ప స్వామివారి కృపతో మా గ్రామం సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం. ఈ పూజా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల భక్తి మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. భక్తి ఉత్సాహంతో నిండిన ఈ వేడుకలో యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి శరణం మంత్రజపాలతో ఊరంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

## ధర్నా చేస్తున్న ఆళ్లగడ్డ తాలూకా పాల డైరీ ప్రెసిడెంట్లు మరియు రైతులు




**ఆళ్లగడ్డ నవంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్** నంద్యాల విజయ పాల డైరీ లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి అంటూ ఆళ్లగడ్డ తాలూకా పాల డైరీ ప్రెసిడెంట్లు మరియు రైతులు ఆదివారం ధర్నా చేయడం జరిగింది. విజయ డైరీలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరూ ముక్కుమూడిగా ప్రజలందరినీ మరియు రైతులను మోసం చేస్తున్నారని ప్రభుత్వం వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని పాల డైరీ ప్రెసిడెంట్లు తెలియజేశారు. ఆళ్లగడ్డ ఏరియాలో సొసైటీలను రద్దుచేసి వారికి నచ్చిన సొసైటీలను మాత్రమే పెట్టుకొని ఎలక్షన్ జరపాలని చూస్తున్నారు, న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సొసైటీకి పర్మిషన్ ఇవ్వాలని, డిసెంబర్లో జరగబోయే ఎన్నికలు న్యాయబద్ధంగా జరగాలని పాల సొసైటీ ప్రెసిడెంట్ మరియు రైతులందరూ ఈ ధర్నా చేయడం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. సొసైటీలో జరిగే అన్యాయాలు అక్రమాలు కచ్చితంగా ప్రభుత్వం వారు చర్యలు తీసుకొని అరికట్టాలని ప్రజలందరి తరపున కోరుతున్నామని తెలిపారు.

## కడప శివారులో రోడ్డు ప్రమాదం



**నవంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** బైక్ పై డ్రైవ్ చేస్తూ అదుపు తప్పి డివైడర్ ఢీ కొన్న ఘటన లో యువకుడి మృతి. మృతుడు చెన్నూరు కు చెందిన సూరి గా గుర్తింపు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసిన పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దొంగల వేణుగోపాల్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజైన వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి దొంగల బ్రహ్మానంద రెడ్డి అన్న కుమార్తె వివాహానికి హాజరైన కూడేరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వధువు దొంగల సింధూర రెడ్డి వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చినుకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు, దొంగల భయపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాగులపాడు రామాలింగయ్య, దొంగల వన్నారెడ్డి, జూటూరు గోవిందరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నేడు రామాపురంలో విపిఆర్ నేత్ర శిబిరం విజయంవంత చేయండి...

**డాక్టర్. బిషప్ ఓబులాపురం దేవప్రసన్న**



**వరికుంటపాడు నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)** సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ విపిఎర్ ట్రస్ట్ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరో వినూత్న కార్యక్రమానికి నేడు ఉదయం 9:00 గంటలకు రామాపురం గ్రామం, వరికుంటపాడు మండలంలో శ్రీకారం చేపడుతున్నారని వరికుంటపాడు మండలం టీడీపీ క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ఓబులాపురం దేవప్రఓన్న ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...."వి.పి.ఆర్ నేత్ర ద్వారా మన ఉదయగిరి నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు మరియు ఉచిత కంటి అద్దాల పంపిణీ శిబిరం" నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు కంటి సంబంధిత సమస్యలు లేకుండా ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడే ఉద్దేశ్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నేత్ర వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి కంటి అద్దములు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరియు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పాన్ని వ్యక్తం చేయనున్నారు. కావున మన ఉదయగిరి నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## శిథిలావస్థలో వ్యవసాయ కార్యాలయం.



**రుద్రవరం నవంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరంలోని వ్యవసాయ కార్యాలయము పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన కార్యాలయము పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఇందులో విధులు నిర్వహించడానికి సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. కార్యాలయ భవనం పై భాగంలో పూర్తిగా దెబ్బతిని భారీ వర్షాలు కురిసిన సమయంలో పై పెచ్చులు ఊడి నీరు కారుతూ ఉండడంతో కార్యాలయంలోని ఫైలు, కంప్యూటర్ లు దెబ్బతినే అవకాశం ఉండడంతో అధికారులు వాటిపై కవర్లు ఉంచి విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయ భవనము ఎప్పుడు కూలుతుందోనని భయంతో సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వ్యవసాయ కార్యాలయంకు నూతన భవనాన్ని నిర్మించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు

## వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు రాజేష్ శెట్టి



**నందవరం నవంబర్ 02(ప్రజా జ్యోతి):** ఏమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇన్చార్జిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు రాజీవ్ రెడ్డి ని నియమించినందుకు నాలదిన్నె గ్రామ ఎర్రకోట సైన్యం వైఎస్ఆర్సిపి నాయకులు రాజేష్ శెట్టి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, నాగప్ప రంగన్న కోటేకల్ చాంద్, హుస్సేన్ గౌడ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## 9 మంది పేకాట రాయల్ అరెస్ట్

**సీఐ పుల్ శేఖర్ గౌడ్**

**తుగ్గలి ఎస్సై బాల నరసింహులు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి పరిధిలోని పెరవలకి వెళ్లే దారిలో పొలిమేరమ్మ పంట పొలాల వంకలో పేకాట ఆడుతున్న 9 మంది లో ఐదుగురు వ్యక్తులను పట్టుకోగా నలుగురు వ్యక్తులు పారిపోయారు వారి వద్ద నుండి 12,130/-డబ్బులు సీజ్ చేసి అందరిపై కేసు నమోదు చేయడమైనది అని సీఐ పులి శేఖర్, తెలిపారు, గ్రామాలలో పేకాట మటక కి ప్రజలు దూరంగా ఉండాలన్నారు అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడితే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎస్సై బాల నరసింహులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైని మర్యాదకు పూర్వం కలసిన:

**బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజారావు**



**నందవరం నవంబర్ 02 (ప్రజా జ్యోతి):** నందవరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన తిమ్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ రావు. ఈ సందర్బంగా వారు మాట్లడుతు న్యాయంకోసం పోలిస్ స్టేషను కు ఎవరైనా బాధితులు వచ్చినప్పుడు వారికి జాప్యం జరగకుండా సత్వర న్యాయం చెయ్యాలని అలాగే సామాన్య ప్రజలకు చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎస్సై ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బిజెపి నాయకులు కళ్ళెల్ శివ, డానియల్,గని,మిన్నల, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ పి శివ, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## కార్తీక క్షీరాబ్ది ద్వాదశి వైభవం

**- కోదండ రామాలయానికి పోటెత్తిన భక్తులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** కార్తీక మాసంలో వచ్చే కార్తీక ఏకాదశి ఎంతో మహిమాన్వితమైనది. ఈ పవిత్రమైన రోజున విష్ణు మూర్తి యోగ నిద్ర నుండి మేల్కొంటారని పురాణాల్లో పేర్కొనబడింది. అటువంటి కార్తీక ఏకాదశిని ముగించుకుని క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన పురాతన విష్ణు దేవాలయానికి భక్తులు పోటెత్తారు. వేకువజామున లేచి కోనేటి స్నానాలు ఆచరించి , కొలనులలో దీపాలు వదిలి స్వామివారి ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు స్వామివారికి వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు , పూజలు , మంగళ హారతులు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రాంగణం వద్ద క్యూ లైన్లు ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయంలో తులసి , ఉసిరి మొక్కలకు ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించారు. అనంతరం శాలిగ్రామ దానాలు చేశారు.

## మొంథా తుఫాన్ బాధితులకు ప్రత్యేకఆర్థిక సాయం అందజేత



**తాళ్లపూడి,నవంబర్2, ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల సంభవించిన మొంథా ప్రభావంతో పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులను ఆదుకుని అండగా ఉండాలనే ఉద్దేశంతో వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించింది. ప్రక్కిలంక గ్రామంలో పునరావాస కేంద్రంలో ఉన్న 21 కుటుంబాలకు 44000/- రూ అన్నదేవరపేట పునరావాస కేంద్రం లో ఉన్న 10 కుటుంబాలకు 20000/-రూ చెప్పున తాళ్లపూడి మండలం మొత్తం మీద 31 కుటుంబాలకు 64000/- రూ అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, కొటారు.వెంకట్రావు, ఎలుగుబంటి. బాలకృష్ణ, చెవ్వూరి. రాము, కూచిపూడి .గణపతి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నేడు సమీక్ష



**బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ భావన జిల్లా స్థాయి అధికారులతో ప్రజల అర్జీలపై సమీక్ష జరపనున్నారు. తరువాత ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి కొత్త సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుంది. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్లు, మండల తహశీల్దార్ల కార్యాలయాల్లో కూడా అధికారులు ప్రజల సమస్యలు స్వీకరిస్తారని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి లేదా పూర్వ అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, మీకోసం డాట్ ఏపీ డాట్ గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## లైన్ మెన్ కుటుంబాన్ని పరామర్శించిన తూర్పు కాపు నేత మక్కా




జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:
ఈటీవల విద్యుత్ ( 11 కేవీ మెయిన్ లైన్) ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న జిల్లా పరిషత్ ఏరియా లైన్ మన్ ఎం.దాలి నాయుడు ను తూర్పు కాపు నేత మక్కా సాయిబాబు నాయుడు పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు తో ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని బాధితుడి ని ప్రభుత్వ పరంగా విద్యుత్ శాఖ పరంగా ఆధుకోవాలని. కోరారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈయన తో పాటు జి సిగడం మండలం నడిమివలస బాలి రమేష్ నాయుడు ,ఎం. రామకృష్ణ నాయుడు ,తూర్పు కాపు నాయకులు గుమ్మడి. శాంతా రాము ,తదితరులు పాల్గొన్నారు.

# నాడు వైసిపి ఐదేళ్ల పాలనలో వేధింపులు, విధ్వంసం.

**నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం.**

**రావిపాడులో చేనేత కార్మికులకు తుఫాన్ సాయం కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 2.** రాష్ట్రంలో నాడు వైసిపి ఐదేళ్ల పాలన అరాచకం, కక్షలు, వేధింపులు, విధ్వంసం వైపు సాగితే నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమం వైపు పరుగులు పెడుతున్నదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు . పోడూరు మండలం రావిపాడు గ్రామంలో ఆదివారం జరిగిన తుపాన్ సాయం కార్యక్రమంలో చేనేత కార్మిక కుటుంబాలకు మంత్రి నిమ్మల కూటమి నాయకులతో కలిసి 50 కేజీల బియ్యం, 5 ఐదు రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వం నడుస్తుందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల కలయిక రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. అటువంటి మంచి కూటమి భవిష్యత్తులోనూ కొనసాగేలా ఆశీర్వదించాలని, రాష్ట్రాన్ని విచ్చన్నం చేసి అన్ని వర్గాల ప్రజలను దగా మోసం చేసిన వైసీపీలో భూస్థాపితం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో చేనేత పరిశ్రమకు, కార్మిక వర్గాలకు మంచి రోజులు తీసుకువచ్చేలా చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిజెపి జనసేన నాయకులు పెనుమత్స రాంబద్ర రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, యర్రంశెట్టి పద్మారావు, శీలం శ్రీనివాస్, పితాని వెంకటేష్, చింతపల్లి రమేష్ శెట్టి, దేవరపు దొరబాబు, దాసరి రత్నా రాజు, ఎల్లమెల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ, సిద్ధని గణపతి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం అందజేత



**తాళ్లపూడి,నవంబర్2, ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల సంభవించిన మొంథా ప్రభావంతో పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. ప్రక్కిలంక గ్రామంలో పునరావాస కేంద్రంలో ఉన్న 21 కుటుంబాలకు 44000/- రూ అన్నదేవరపేట పునరావాస కేంద్రం లో ఉన్న 10 కుటుంబాలకు 20000/-రూ చెప్పున తాళ్లపూడి మండలం మొత్తం మీద 31 కుటుంబాలకు 64000/- రూ అందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, కొటారు.వెంకట్రావు, ఎలుగుబంటి. బాలకృష్ణ, చెవ్వూరి. రాము, కూచిపూడి .గణపతి తదితరులు పాల్గొన్నారు

## పామిడిలో కార్తీక వనభోజనాలు. నిర్వహించడం జరిగినది..



**. ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...**పామిడి పట్టణంలోని మాడి వెంకట స్వామి తోటలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం వారు కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈసందర్భంగా వంద సంవత్సరాల ఉసిరక వృక్షానికి, తులసి మాతకు పెద్దయత్తున పూజలు చేశారు. పురోహితుని ద్వారా సంకల్ప పూజలు చేశారు. కార్తీక మాసం ద్వాదశి సందర్భంగా ధాత్రి, దామోదర పూజలు చేశారు. చెట్టు క్రింద శివ అభిషేకం దీపారాధనలు చేశారు. ఉసిరిక చెట్టు పూజలు అత్యంత పుణ్య ప్రాధంగా హిందువులు భావిస్తారు. వివిధక్రీడా పోటీలు ఆర్య వైశ్య సంఘం సభ్యులకు చేపట్టారు. గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. అనంతరం కొత్తురు రామ మోహన్ అనురాధ కుటుంబ సభ్యులు వనభోజనం అందించారు. నూతనంగా ఏర్పాటైన ఆర్య వైశ్య యువజన సంఘం వారు ఆర్య వైశ్య సంఘం పాలక మండలి వారిని సత్కరించారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 2 న్యూస్ :**రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతకొమ్మదిన్నె మండలం బూసిరెడ్డిపల్లె పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ సంతకాలు చేసి వైద్య విద్య ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల జోనల్ పరిశీలకులు గూడా ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులు ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, గత్తి రెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, సర్పంచ్ డి. సుబ్బారెడ్డి, నాయకులు రమణారెడ్డి, మోహన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, విశ్వనాథ్ (బాబు) తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు గూడా సదానందరెడ్డి, నీలకంఠారెడ్డి, శ్రీరాం రెడ్డి, పంచాయతీ నాయకులు, హరిజనవాడ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ.

**ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమాజీ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్రరావు.**



**పోడూరు, నవంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర మాజీరాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు ఆదేశాల మేరకు నియోజవర్గంలోని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్, ఆచంట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పోతుమూడి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆదివారం పోడూరు మండలం చంద్రరాజు చెరువు లో సంతకాలు సేకరణ చేపట్టారు. ఈకార్యమానికి మహిళలు వృద్ధులు విద్యార్థులు యువతలో ముందుకొచ్చి స్పందిస్తూ సహకరించారు. కార్యక్రమంపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ కన్వీనర్ కందికట్ల వెంకటరావు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షు సూర్య తేజ, కుసుమే రత్నంరాజు, కుసుమే సుబ్బారావు, కాకర శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు చెరువులో యువకుడు గల్లంతు. గాలింపు చేపట్టిన పోలీస్ మరియు ఫైర్ సిబ్బంది.



**నవంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**గల్లంతయిన యువకుడు నలిశెట్టి మహేష్ గా గుర్తించిన పోలీసులు. గ్రామంలో ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.వాటర్ ప్లాంట్ సమీపంలోని ఉన్న ఈ చెరువులో ఈతకు దిగిన మహేష్ కొద్దిసేపటికే నీట మునిగి గల్లంతయ్యాడు.తాను ఈత కొట్టలేకపోతున్నానని భారంగా ఉంది అంటూ తనను రక్షించమని మహేష్ కేకలు వేశాడని అతనిని రక్షించే ప్రయత్నం చేసిన ప్రయత్నం ఫలించక నీట మునిగిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక్కడికి చేరుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ వారి సిబ్బంది మరియు ఫైర్స్ సిబ్బంది నీటిలో గల్లంతయిన మహేష్ జాడ కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు.ఇంకా అతని జాడ లభించలేదు.. చెరువు వద్దకు భారీగా చేరుకొని గమనిస్తున్న ప్రజలు.

## బుగ్గలేటిపల్లెలో రచ్చబండ కార్యక్రమం - కోటి సంతకాల సేకరణ....



**చింతకొమ్మదిన్నె నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె పంచాయతీ పరిధిలోని బుగ్గలేటిపల్లెలో వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల నుండి సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గూడా ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులు నీలకంఠారెడ్డి, రామచంద్రయాదవ్, గూడా సదానంద రెడ్డి, గజ్జల లక్ష్మిరెడ్డి, కత్తి సుబ్బరాయుడు, బత్తల సుబ్బరాయుడు, బొల్లిశెట్టి హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.గ్రామంలోని ప్రముఖ నాయకులు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాడు విధ్వంసం - నేడు అభివృద్ధి- మంత్రి రామానాయుడు.

**రావిపాడులో మెంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర సరకులు అందజేసిన మంత్రి నిమ్మల**



**పోడూరు, నవంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పాలన అరాచకం, కక్షలు, వేధింపులు, విధ్వంసం వైపు సాగితే నేడు నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం వైపు పరుగులు పెడుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు . ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని ప్రతి ఓటు అభివృద్ధి వైపు ఉండాలి గాని విధ్వంసం వైపు కాదని స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో చేనేత కార్మిక కుటుంబాలకు ఆయన కూటమి నాయకులతో కలిసి 50 కేజీల బియ్యం, 5 ఐదు రకాల నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వం నడుస్తుందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల కలయిక రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. అటువంటి మంచి కూటమి భవిష్యత్తులోనూ కొనసాగేలా ఆశీర్వదించాలని, రాష్ట్రాన్ని విచ్చన్నం చేసి అన్ని వర్గాల ప్రజలను దగా మోసం చేసిన వైసీపీలో భూస్థాపితం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో చేనేత పరిశ్రమకు, కార్మిక వర్గాలకు మంచి రోజులు తీసుకువచ్చేలా చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెనుమత్స రాంబద్ర రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఎర్రంశెట్టి పద్మారావు, శీలం శ్రీనివాస్, పితాని వెంకటేష్, చింతపల్లి రమేష్ శెట్టి, దేవరపు దొరబాబు, దాసరి రత్నా రాజు, ఎల్లమెల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ, సిద్ధని గణపతి తదితరులు పాల్గొన్నారు.

## విచారణకు వెళ్లిన పోలీసులపై దాడికి యత్నించిన 7 గురి పై కేసు నమోదు

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 02 ప్రజా జ్యోతి** రామపురం మండలం నీలకంఠరావుపేట హైస్కూల్లో చదువుతున్న ఎస్సీ బాలికను శనివారం వేధింపులు గురి చేశారని బాలిక బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు కోసం విచారణకు వెళ్లిన పోలీసులపై బాబ్ జాన్ కుటుంబ సభ్యులు పోలీసులపై దాడికి యత్నించారని ఈ మేరకు బాబ్ జాన్, కుమారుడు సాహిద్ వారి కుటుంబ సభ్యులు7 మందిపై ఆదివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బాబ్ జాన్ కుమారుడు సాహిద్ నీలకంఠరావుపేట బాలికల హైస్కూల్లో చదువుతున్న ఓ బాలికను పాఠశాల వద్దకు వెళ్లి బాలికపై దురుసుగావిప్రవర్తించినందుకు బాలిక బంధువులు రామాపురంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రామాపురం పోలీసులు పోక్స్ కేసు నమోదు చేశారని ఈ మేరకు బాబ్జాన్ కుమారుడిది లక్కిరెడ్డిపల్లి కావడంతో లక్కిరెడ్డిపల్లె పోలీసులకు అప్పజెప్పగా లకిరెడ్డిపల్లి పోలీసులు బాబ్జాన్ ఇంటికి వెళ్లి బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ కు విచారణకు రమ్మనగా పోలీసులపై బాబ్ జాన్ కుటుంబ సభ్యులు దురుసు ప్రవర్తన చేసి దాడికి తెగబడ్డారని ఎస్ఐ తెలిపారు లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్లో పోలీసులపై దాడికి యత్నించినందుకు నందుకు బాబ్ జాన్ , కుమారుడు సాదిక్ , కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా లక్కిరెడ్డిపల్లి చెందిన బాట మాదిగ పల్లెకు చెందిన దళితులు కూడా బాబ్ జాన్ పై కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు

## యాదవ నేతల విజయానికి ప్రార్థనలు



**బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా యాదవ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దర్శి పెద మస్తాన్ నగర్‌లోని శ్రీ కృష్ణస్వామి ఆలయంలో బీహార్‌లో తేజస్వి యాదవ్, తెలంగాణలో నవీన్ యాదవ్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలునిర్వహించారు.యాపా,అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన సేవలు, తేజస్వి యాదవ్ ఇచ్చిన ఉద్యోగాలు ప్రజల మదిలో ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దర్శి సాంబశివరావు, బోయిన వెంకటేశ్వర్లు, పులి శరత్ బాబు, వడ్లమూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు ....



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ సమీపాన పెరవలి రహదారిలో ఉన్న పొలిమేరమ్మ పంట పొలాల్లో ఉన్న వాగు లో పేకాట ఆడుతున్న 5మందిని సీఐ పులి శేఖర్ గౌడ్ తన సిబ్బందితో అరెస్టు చేశారు.పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక సీఐ పులిశేఖర్ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 12,130 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.త్వరలో పారిపోయిన నలుగురిని అరెస్టు చేస్తామని సీఐ పులిశేఖర్ గౌడ్ తెలిపారు.పేకాట శిబిరం దాడిలో ఎస్సై బాల నరసింహులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎల్వీఎం3-ఎం5రాకెట్ ప్రయోగం విజయవంతం



**నవంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ).**శ్రీహరికోట విజయవంతంగా కక్ష్యలోకి సీఎంఎస్-03' ఉపగ్రహం అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్ష ప్రయోగాల్లో మరోసారి భారత కీర్తి పతాకాన్ని రెప రెప లాడించిన ఇస్రో భారత నావి కి అండగా ఉండనున్న ఈ ప్రయోగం భారత సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఉపయోగపడనున్న ఈ ఉపగ్రహం దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ  కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్వీఎం3-ఎం5 వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టనున్నారు. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

# విపిఆర్ నేత్ర... ప్రజాసేవలో సరికొత్త వెలుగు...

- విపిఆర్ సంకల్పంతో మరో వినూత్న కార్యక్రమం..
- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 3న విపిఆర్ నేత్ర ప్రారంభం...
- వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో లాంఛనంగా ప్రారంభించనున్న ఎంపీ వేమిరెడ్డి..
- విపిఆర్ నేత్ర ద్వారా ప్రతి గ్రామంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు, కళ్లజోళ్ల అందజేత...
- ప్రజా సేవే పరమావధిగా విపిఆర్ పయనం...

**నెల్లూరు బ్యూరో నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)** విపిఆర్ అమృత ధారతో వందలాది గ్రామాల దాహార్తి తీర్చి అపర భగీరధుడు, ట్రై సైకిళ్లు అందించి దివ్యాంగుల ఆత్మస్థైర్యం అయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో జిల్లా వాసుల మదిలో చిరస్థాయిగా నిలిచిన మన సింహపురి ముద్దుబిడ్డ, విద్యా దాత, పేదల ఆశాజ్యోతి.. అన్నార్తుల దీనబంధు అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంసిద్ధులయ్యారు. జిల్లాలో కంటి సమస్యలతో బాధపడేవారికి శ్రీ రామ రక్షగా నిలిచేందుకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర యజ్ఞానికి పూనుకొన్నారు. నవంబర్ 3వ తేదీన ఉదయగిరి నియోజకవర్గం వరికుటపాడు మండలం రామాపురం గ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఉదయగిరి నుంచే ప్రారంభం..**

ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా కార్యక్రమాలు నిర్వహించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు ప్రజల కంటి వైద్యానికి సంబంధించి పరీక్షలు నిర్వహించేందుకు విపిఆర్ నేత్ర అనే కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని తనకు ఎంతో ఇష్టమైన ఉదయగిరి ప్రాంతం నుంచే ప్రారంభించనున్నారు. ఉదయగిరి ప్రజలంటే తనకు ఎంత మక్కువో ఇప్పటికే అనేక సందర్భాల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు వెల్లడించిన విషయం విధితమే. ఫౌండేషన్ తరపున విపిఆర్ అమృత ధారను కూడా ఉదయగిరి నుంచే ప్రారంభించారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేతను కూడా ఇక్కడి నుంచే ఆరంభించారు. అదేవిధంగా నేడు వీ పి ఆర్ నేత్ర ను కూడా ఈ నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తుండడం విశేషం.

**ప్రజలకు విపిఆర్ ఫౌండేషన్ భరోసా..**

విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ అమృత ధార అన్న పేరుతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దాదాపు 170 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. మెట్ట ప్రాంత దాహార్తిని తీర్చి వారి జీవన్మరణ సమస్యను పరిష్కరించారు. విపిఆర్ విద్య ద్వారా పేద పిల్లలకు ఉచిత విద్యనందిస్తున్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విపిఆర్ భరోసా ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులను గుర్తించి వారికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ అందజేశారు. ఇప్పటివరకు దాదాపు 950 మందికి ట్రై సైకిళు అందించారంటే విపిఆర్ గారి సంకల్పం ఎంత గొప్పదో అర్థం అవుతుంది. నేడు జిల్లావ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు ఎంతో సంతోషంగా బయటకు వచ్చి తమ పనులు తాము చేసుకోగలుగుతున్నారంటే అందుకు కారణం విపిఆర్ అందించిన అండదండలే.

**ప్రతి మహిళ ఆరోగ్యం బాగుండాలని..**

ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి కుటుంబ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సౌజన్యంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కోవూరు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 3 కోట్ల రూపాయలు వెచ్చించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌కు అందించిన పింక్ బస్సును కోవూరు రప్పించి నియోజకవర్గ మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా చేయించారు. అవసరం అయినవారికి వైద్య సహాయం కూడా చేశారు. నియోజకవర్గంలో దాదాపు పదివేల మంది మహిళలు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని ధైర్యంగా జీవిస్తున్నారంటే అది విపిఆర్ దంపతుల పుణ్యమే.

**విపిఆర్ నేత్రకు ప్రత్యేక బస్సు..**

విపిఆర్ నేత్ర కార్యక్రమం కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ప్రత్యేకంగా అన్ని వైద్య పరికరాలతో కూడిన ప్రత్యేక బస్సును తయారు చేయించారు. బస్సులో ఏఆర్ మెషీన్, విజన్ ఎల్‌ఈడీ ఛార్ట్, ట్రెయిల్ బాక్స్, లెన్సో మీటర్, గ్రేనింగ్ మెషీన్, 15 రకాల బ్రాండెడ్ ఫ్రేమ్స్, బ్రాండెడ్ లెన్స్, లెన్సులు కట్ చేసే కటింగ్ మెషీన్ వంటివి ఉంటాయి. వీటన్నింటికీ విభాగాల వారీగా వైద్య నిపుణులు నిరంతరం ప్రజలను పరీక్షిస్తుంటారు.

**అన్నీ పరీక్షలు ఉచితమే..**




విపిఆర్ నేత్ర బస్సులో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే ప్రజలకు అన్ని ఉచితంగా అందించనున్నారు. కంటి పరీక్షల దగ్గరి నుంచి కళ్ల జోళ్ల వరకు బస్సులోనే వాటిని తయారు చేయించి అందిస్తారు. ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ముందుగా వైద్య నిపుణులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారి కంటి సమస్యలను గుర్తిస్తారు. అనంతరం వారి చూపును ఆధారంగా చేసుకుని అద్దాలు అవసరం అయితే వెంటనే మరో విభాగానికి రిఫర్ చేస్తారు. వారు బస్సులోనే అద్దాలు అందించి ప్రజల అభీష్టం మేరకు ఎంచుకున్న ఫ్రేమ్‌కు వాటిని సమకూర్చి అందజేస్తారు.

**దశలవారీగా అన్ని నియోజకవర్గాల్లో..**

ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తున్న విపిఆర్ నేత్ర కార్యక్రమం దశలవారీగా నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు విస్తరించనుంది. వరికుంటపాడు మండలంలో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. మరో మండలానికి విస్తరించేలా విపిఆర్ ఫౌండేషన్ సిబ్బంది ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఇలా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఇబ్బందులు తొలగించాలన్న సంకల్పంతో ముందుకు సాగనున్నారు.

# కడప జిల్లాను తుఫాన్ జాబితాలో చేర్చాలి

# -రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.....

కె. ప్రభాకర్ రెడ్డి డిమండ్.



**చింతకొమ్మదిన్నె నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ప్రభావంతో కడప జిల్లాలో పలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం చింతకొమ్మదిన్నె మండలం కొలుమూలపల్లెలో తుఫాన్ దాటికి నాశనం అయిన చామంతి పూల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తుఫాన్ జాబితాలో కడప జిల్లాను చేర్చకపోవడం అన్యాయమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎనిమిది మండలాలలో తుఫాన్ ప్రభావం కారణంగా పత్తి, వరి, మొక్కజొన్న, కంది, మినుము, శనగ, మిర్చి, అరటి, చామంతి పూలు వంటి పంటలు భారీగా నష్టపోయాయని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభాకర్ రెడ్డి వివరించారు. అధిక వర్షాలు, గాలుల ప్రభావంతో చామంతి పూల చెట్లు ఎండిపోవడంతో దిగుబడి సగానికి తగ్గే అవకాశం ఉందని చెప్పారు. కౌలు రైతులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టాలను అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవిన్యూ, ఉద్యాన శాఖల సంయుక్త బృందాలను క్షేత్ర స్థాయిలో పంపించాలని సూచించారు. ఈ బృందాలలో రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో అమల్లో ఉన్న ఉచిత పంటల బీమా రైతులకు ఎంతో మేలు చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుత బీమా విధానం లోపభూయిష్టంగా ఉందని, రైతులకు ప్రయోజనం లేకపోతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని పంటలకు ఉచిత పంటల బీమాను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ.25,000, వాణిజ్య, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు, కౌలు రైతులు అందరికీ పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.నేడు (సోమవారం) ఉదయం జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి, మండల నాయకులు సిద్దయ్య, వెంకటసుబ్బారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంతా తుఫాన్ ప్రభావం వల్ల గ్రాములు వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు..

గ్రామ ప్రజల ఇబ్బందులను గమనించిన పంచాయతీ సిబ్బంది ..
వెంటనే గ్రామ పురవీధుల్లో విధి దీపాలు ఏర్పాటు చేయడంతో..
వర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక గ్రామ ప్రజలు..



**కలిగిరి నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)** కలిగిరి మండలం పెద్దకొండూరు గ్రామ పంచాయతీ లోని 4 ఆవాస గ్రామాలు కలవు ఇవి  పెద్దకొండూరు, పెద్దపాడు,అయప్ప రెడ్డి పాలెం, అట్ల అగ్రహారం, గ్రామలు కలవు, ఐతే మొంతా తుఫాన్ ప్రభావం వలన భారీ వర్షాలు కారణం వలన విధి లైట్స్ వెలగకపోవడం తో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో స్థానిక నాయకులు రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకటరామారావు వెంటనే స్పందించి, పంచాయతీ అధికారులు  తో మరియు గ్రామ సర్పంచ్ మొక్క సుజాత, మాజీ సర్పంచ్ మొక్క హజరత్ రావు, లకి తెలియజేయడం తో వెంటనే వాళ్ళు స్పందించి గ్రామంలోని వీధి దీపాలు వేసి గ్రామస్తులికి వెలుగు నివ్వడం జరిగింది. అంతే కాకుండా పెద్దపాడు, పెద్దకొండూరు, అయ్యప్ప రెడ్డి పాలెం, అట్ల అగ్రహారం, గ్రామా ల లోని బజారులు ల లో గడ్డి విపరీతంగా ఉండడం తో  గడ్డి మందు కొట్టించడం పెద్దకొండూరు గ్రామాన్ని అభివృద్ధి పదం తో ముందుకు తీసుకెళ్తున్నరు. అంతే కాకుండ  ఎక్కడ చేయని విధముగా పదాకొండూరు గ్రామ పంచాయతీ ని అభివృద్ధి తో ముందుకు తీసుకుపోతున్నారు.ఈ అభివృద్ధి ని చూసి గ్రామస్తులు సంతోష వ్యక్తం చెందినారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**రాయచోటి నవంబర్ 02 ప్రజా జ్యోతి**  రాయచోటి పట్టణంలోని భరత్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో, తిరుపతి అమెరికన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ మాట్లాడుతూ ప్రజల కంటి ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్. హరినాథ్ రెడ్డి, రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ.. 20 ఏళ్లు దాటిన వారిలో కంటి సమస్యలు పెరుగుతున్నాయి. అందరూ కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 70 మందికి కంటి పరీక్షలు జరగగా, 20మందిని ప్రత్యేక చికిత్స కోసం తిరుపతి అమెరికన్ ఐ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.లయన్ డా. భరత్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటుంది. రాయచోటి పేద ప్రజల కోసం నా వంతు సహాయం అందిస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్, కోశాధికారి లయన్ మనోహర్ రాజు, లయన్ వి. నారాయణ రెడ్డి, లయన్ సుందర్ రాజా నాయుడు, లయన్ జి. రాధా కృష్ణ, అమెరికన్ ఐ హాస్పిటల్ సిబ్బంది, భరత్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట

**రామాపురం మండలం రాచపల్లె గ్రామం బాలిరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభపు పూజలలో శ్రీకాంత్ రెడ్డి**



**రామాపురం నవంబర్ 02 ప్రజా జ్యోతి**  జగన్ హయాంలో ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట వేయడం జరిగిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం  రాచపల్లె గ్రామం బాలిరెడ్డిగారిపల్లె లో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభపు పూజలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పూజలకు విచ్చేసిన ఆయనకు పల్లె ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి,తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న కలలు నెరవేరుతుండడం ఆనందంగా ఉందన్నారు.గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజక వర్గంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలను ముంజూరు చేయించడం జరిగిందన్నారు. రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లె లో శ్రీరామదూత అభయ హస్త ఆలయానికి రూ 24 లక్షలు,సుద్దమల్ల గ్రామం చింతల వాండ్లపల్లె లోని కోదండ రామాలయం పునఃనిర్మాణానికి రూ 20 లక్షలు,నల్లగుట్టపల్లెలోని రామాలయం నిర్మాణానికి రూ 40 లక్షలు, కల్పనాయుని చెరువు మాలపల్లె రామాలయం నిర్మాణానికి రూ 20 లక్షలు,మూలపల్లె లో రూ 20 లక్షలునిధులును మంజూరు చేయించామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 11 ఆలయాలకు నిధులను మంజూరు చేయించిన విషయాలను ఆయన గుర్తు చేశారు.అలాగే ధూప దీప నైవేద్యం పథకం క్రింద పలు ఆలయాల అభివృద్ధి కి కృషిచేశామన్నారు.శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# బిజినెస్

## కొత్త స్కూటర్ అమ్మకాల నిలిపివేత!



ఓలా ఎలక్ట్రిక్ ట్రేడ్ సర్టిఫికెట్‌ను సస్పెండ్ చేస్తూ గోవా రవాణా శాఖ కీలక ప్రకటన చేసింది. సరైన సర్వీస్ లేకపోవడం, మరమ్మత్తు జాప్యాలపై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో.. రాష్ట్రంలో అన్ని కొత్త స్కూటర్ల అమ్మకాలను కూడా నిలిపివేసింది. గోవాలోని మూడు సర్వీస్ సెంటర్లలో దాదాపు 2,000 ఓలా స్కూటర్లకు సరైన మరమ్మత్తులు చేయకపోవడమే కాకుండా.. సిబ్బంది నుంచి సరైన స్పందన రావడం లేదని కస్టమర్లు చెబుతున్నారు. అస్పష్టమైన ప్రతిస్పందనలు %ఒ% రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అలస్యమవ్వాయని కస్టమర్లు ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై చర్య తీసుకోవాలని.. రవాణా శాఖకు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌కు ఓలా ఎలక్ట్రిక్ వినియోగదారులు మెమో రాండం సమర్పించారు. దీంతో రాష్ట్ర వాహన్ పోర్టల్‌లోని అన్ని ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్లను బ్లాక్ చేస్తూ సంబంధిత శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తాత్కాలికమని.. సమస్యలను పరిష్కరించిన తరువాత, దీని ఎత్తివేయనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ చర్య గోవాలోని ఎలక్ట్రిక్ వాహన యజమానులలో చర్చలకు దారితీసింది. చాలామంది ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు బాధ్యత అలవాటాలని, జవాబుదారీతనం ఉండాలనే కఠినమైన చర్య తీసుకోవడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

## ఇంటికి వాస్తు బాగుంటేనే సరిపోదు



వాస్తు.. ఇంటి ఎంపికలో కీలకం. వాస్తును విశ్వసించేవారు అన్నీ అనుకూలంగా ఉంటే తప్ప కొనేందుకైనా, అద్దెకుండేందుకైనా నిర్ణయానికి రారు. అయితే ఇంటికి వాస్తు బాగుంటేనే సరిపోదని, పరిసరాల ప్రభావం కూడా ఇంటిపై, అందులోని నివాసితులపై ప్రభావం చూపిస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇంటి చుట్టుపక్కల, సమీపంలో శ్మశానం, ఆస్పత్రులు ఉంటే కొందరిలో మానసిక ఆందోళనలకు దారితీయవచ్చు. ఏదో రూపంలో ఏదో ఒక సమయంలో మనసుపై ప్రభావం చూపే వీలుంది. లేనిపోని భయాందోళనలకు గురవుతుంటారు. ఇది ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. అలాగే మురుగు కాల్వలు, భారీ శబ్దాలు చేసే కాలుష్య కర్మాగారాలు వంటివి కూడా నివాసితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంటుంది. అందుకే సాధ్యమైనంత వరకూ వీటికి దూరంగా ఉండటమే ఉత్తమమని చెబుతుంటారు.

### ఆటోకు పండుగ కిక్కు.. కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు..

# అక్టోబర్‌లో రికార్డుస్థాయి వాహన విక్రయాలు



**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. శనివారం ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్లు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు. అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మోడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలిరియో, డిజైర్, ఇగ్నీస్, స్విఫ్ట్, వాగనార్ మోడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంక్స్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది. ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి. నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకు పోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

### వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయి ఉత్పత్తి..

# యంగ్‌వన్ సీఎండీ కిహక్‌సాంగ్ వెల్లడి



**గీసుగొండ:** కొరియాకు చెందిన టెక్స్‌టైల్ సంస్థ యంగ్‌వన్..తెలంగాణలో ఏర్పాటు చేసిన ప్లాంట్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధమైంది. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో రూ.840 కోట్ల పెట్టుబడితో 261 ఎకరాల స్థలంలో వస్త్ర పరిశ్రమను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ యూనిట్‌ను కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిహక్‌సాంగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే ఒక యూనిట్‌లో వస్త్రాల ఉత్పత్తి ప్రారంభించినట్లు, మిగతా ఆరు యూనిట్లలో వచ్చే ఏడాది ప్రారంభించనున్నట్లు చెప్పారు. మిగతా ఐదు యూనిట్లకు సంబంధించి అక్కడి కంపెనీ ఉన్నతాధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. పనుల్లో వేగం పెంచి వచ్చే మార్చి నాటికి అన్ని యూనిట్లలో ఉత్పత్తులను ప్రారంభం చాలని సూచించారు. ప్రస్తుతం ఈ యూనిట్‌లో 300 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, మిగతా ఐదు యూనిట్ల అందుబాటులోకి వస్తే మొత్తం 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. వస్త్ర పరిశ్రమకు తెలంగాణ రాష్ట్రం అనువైనది కావడంతో ఇక్కడ యూనిట్‌ను నెలకొల్పాలని ముందుకొచ్చినట్లు చెప్పారు.

### రాణించిన వాషింగ్టన్ సుందర్..

# టీమ్ఇండియా ఘన విజయం



ఆసీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి దాన్ని ఛేదించింది. భారత బ్యాటర్లలో వాషింగ్టన్ సుందర్ (49బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 4 సిక్సులు) రాణించాడు. తిలక్ వర్మ (29బీ 26 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్స్), అభిషేక్ శర్మ (25బీ 16 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (24బీ 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) చెప్పుకోదగ్గ పరుగులు చేశారు. టీమ్ ఇండియా తన బ్యాటింగ్‌ను దూకుడుగా ప్రారంభించింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ మొదటి రెండు ఓవర్లలో రెండు సిక్సులు, రెండు ఫోర్లతో విరుచుకు పడ్డాడు. అయితే దురదృష్టవశాత్తు అభిషేక్ (25బీ 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో (3.3) వికెట్ కీపర్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కాసేపటికే శుభ్‌మన్ గిల్ (15) ఎల్లిస్ బౌలింగ్‌లోనే (5.3) ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రెండో మ్యాచ్‌లో విఫలమైన గిల్.. మూడో మ్యాచ్‌లోనూ పెద్దగా పరుగులు చేయలేక పోయాడు. మంచి టచ్‌లో కనిపించిన సూర్యకుమార్ యాదవ్ (24) స్టాయినిస్ బౌలింగ్‌లో (7.3) నాథన్ ఎల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తనకు లభించిన ఆరంభాన్ని తిలక్ వర్మ (29) పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. జేవియర్ బ్రెట్‌లెట్ బౌలింగ్‌లో జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అక్షర్ పటేల్ (17) సైతం తక్కువ స్కోర్‌కే వెనుదిరిగాడు. త్రుటిలో హాఫ్‌సెంచరీని మిస్‌చేసుకున్న వాషింగ్టన్ సుందర్ (49బి) చివరి వరకు క్రీజులో పాతుకుపోయి, టీమ్ఇండియాకు విజయాన్ని అందించాడు. జితేశ్ శర్మ (22) టీమ్ఇండియా విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, జేవియర్ బ్రెట్‌లెట్, మార్కస్ స్టాయినిస్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన టీమ్ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (74), స్టాయినిస్ (64) అర్ధశతకాలతో రాణించారు. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ 3 వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె ఒక వికెట్ తీశారు

# రంజీ క్రికెటర్ దుర్మరణం



త్రిపుర రంజీ జట్టు మాజీ కెప్టెన్ రాజేష్ బానిక్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. పశ్చిమ త్రిపుర ప్రాంతంలోని ఆనంద్ నగర్‌లో ఈ ప్రమాదం జరిగింది. 40 ఏళ్ల బానిక్ తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి జీవనం సాగించే వాడు. నిత్యం కళ్లెదుటే ఉండే బానిక్ ఇక లేడని తెలిసి తల్లిదండ్రులు, సోదరుడు కన్నీరుమున్నీరవుతున్నారు. బానిక్ మరణవార్త భారత క్రికెట్ అభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. త్రిపుర క్రికెట్ అసోసియేషన్ బానిక్‌కు నివాళు లర్పించింది. కుడి చేతి వాటం బ్యాటర్, ఆఫ్‌సెల్ లెగ్ స్పిన్నర్ అయిన బానిక్ 2001-02 సీజన్‌లో త్రిపుర తరఫున రంజీ అరంగేట్రం చేశాడు. అనతికాలంలోనే నమ్మదగ్గ క్రికెటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. బానిక్ 42 మ్యాచ్‌ల ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 1469 పరుగులు చేశాడు. అలాగే 24 లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో 378 పరుగులు, 18 టీ20ల్లో 203 పరుగులు చేశాడు. క్రికెటర్‌గా బానిక్ కెరీర్ 17 ఏళ్ల పాటు సాగింది. అనంతరం అతడు త్రిపుర అండర్-16 జట్టుకు స్టేట్ సెలెక్టర్‌గా సేవలందించాడు. అండర్-15 రోజుల్లో బానిక్ టీమిండియా మాజీ ఆటగాళ్లు ఇర్ఫాన్ పఠాన్, అంబటి రాయుడుతో డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ప్రస్తుతం అగర్తలలో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో త్రిపుర జట్టు ఆటగాళ్లు బ్లాక్ ఆర్మ్‌బ్యాండ్స్ ధరించి బానిక్‌కు నివాళులర్పించారు.

# స్పోర్ట్స్

### టీ20 క్రికెట్‌లో అతి భారీ సిక్సర్..


# వరల్డ్ రికార్డు బ్రేక్



హోబర్ట్ వేదికగా భారత్‌తో జరుగుతున్న మూడో టీ20లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు ఆసీస్‌కు అర్ష్‌దీప్ సింగ్ ఆరంభంలోనే బిగ్ షాకిచ్చాడు. అతడి బౌలింగ్ ధాటికి హెడ్, ఇంగ్లిస్ వికెట్లను ఆతిథ్య జట్టు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన డేవిడ్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. హోబర్ట్‌లోని బెల్లెరివ్ ఓవల్ మైదానంలో బౌండరీల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో డేవిడ్ కేవలం 23 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొత్తంగా 38 బంతులు మాత్రమే ఎదుర్కొన్న డేవిడ్.. 8 ఫోర్లు, 5 సిక్సులతో 74 పరుగులు చేశాడు.

**డేవిడ్ భారీ సిక్సర్..**


కాగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ భారీ సిక్సర్‌తో మెరిశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఈ ఆసీస్ డెంజరస్ బ్యాటర్ 129 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు. ఆసీస్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్ వేసిన అక్షర్ ఐదో బంతిని.. టాసడ్ ఆఫ్ డెలివరీగా సంధించాడు. ఆ డెలివరీని డేవిడ్ ముందుకు వచ్చి స్ట్రెయిట్ డ్రైవ్ షాట్ ఆడాడు. అతడి పవర్ ధాటికి బంతి నింజా స్టేడియం బయటకు వెళ్లింది. అతడి షాట్ చూసి మైదానంలో అందరూ షాక్ అయిపోయారు. ఈ క్రమంలో డేవిడ్ అంతర్జాతీయ టీ20ల్లో భారీ సిక్సర్ బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉండేది. 2012లో గప్టిల్ సౌతాఫ్రికాపై 127 మీటర్ల సిక్స్ బాదాడు. తాజా మ్యాచ్‌తో గప్టిల్ ఆల్‌టైమ్ రికార్డును డేవిడ్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో డేవిడ్, మార్టిన్ గప్టిల్ తర్వాత యువరాజ్ సింగ్(119 మీటర్లు), క్రిస్ గేల్(116 మీటర్లు) ఉన్నారు.



## హైప్ పెంచుతున్న అజయ్ ది బ్రెయిన్ లుక్స్.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి..?

నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతోపాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా స్టార్ హీరోల సినిమాల్లో నటించి యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ది బ్రెయిన్. సస్పెన్స్, క్రైం కథల కోసం తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారని తెలిసిందే. ది బ్రెయిన్ కూడా ఇదే జోనర్‌లో వస్తోంది. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ది బ్రెయిన్ షూటింగ్ చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని క్రైం సస్పెన్స్ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని డైరెక్టర్ అశ్విన్ కామరాజ్ కొప్పాల. కేసులను ఇన్వెస్టిగేషన్ క్రమంలో సీరియస్‌గా కనిపిస్తున్నట్టు ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మెదడుకు పుస్తెల తాడు వేలాడుతుండగా.. పైనుంచి మోలను సుత్తెతో మెదడులోకి కొడుతున్న స్టిల్ కంటెంట్‌లో ఏదో కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు చెబుతోంది.

## ట్రెండ్ సెట్ చేసేందుకు పృథ్వీరాజ్ సుకుమారన్ రెడీ విలాయత్ బుధ షూటింగ్ ఎక్కడ జరుగుతుందో తెలుసా?



తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఫొటో రూపంలో నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రానికి జేక్స్‌బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ క్రేజీ కంపోజర్ ట్రెండ్ సెట్టింట్ సాంగ్‌ను రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం విలాయత్ బుధ ప్రోమో సాంగ్ షూటింగ్‌ను కోచిలో షూట్ చేస్తున్నారు. త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.





## పెళ్లి తర్వాత లైఫ్‌లో థ్రిల్ కావాలా?.. అయితే టీజర్ చూసేయండి!

టాలీవుడ్ హీరో ప్రియదర్శి పులికొండ నటిస్తోన్న తాజా చిత్రం 'ప్రేమంటే' ఈ మూవీతో నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. థ్రిల్ ప్రాప్తిరస్తు అనేది సబ్ టైటిల్. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా కనిపించనుంది. లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ చిత్రాన్ని జాన్వి నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించారు. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తే పెళ్లి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత నా లైఫ్ థ్రిల్లింగ్‌గా ఉండాలి అంతే అని హీరోయిన్ చెప్పే డైలాగ్‌తో కథేంటో అర్థమవుతోంది. ఫుల్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమా నవంబర్ 21న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ ?మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు.


## మహేశ్ బాబు సినిమా ఈవెంట్.. ఓటీటీలో లైవ్

మహేశ్‌బాబు అభిమానులు గుంటూరు కారం సినిమా తర్వాత ఆయన్ను వెండితెరపై మళ్లీ చూసేందుకు ఆశ పడుతున్నారు. ఈ క్రమంలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %జూవీదీ%29 ప్రాజెక్ట్ అప్‌డేట్ కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే నాలుగు షెడ్యూల్ పైగానే పూర్తి చేసుకుంది. ఒరిస్సా, కెన్యా, వంటి ప్రదేశాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంది. నైరోబి, టాంజానియాల్లో కొత్త షెడ్యూల్ కోసం ప్లాన్ చేస్తోంది. అయితే, నవంబర్ 16న సినిమా టైటిల్‌తో పాటు మహేశ్ ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నారు. అందుకోసం గ్రాండ్‌గా ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జావీదీ%29 ప్రాజెక్ట్ గురించి నవంబర్ 16న హైదరాబాద్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయాలని రాజమౌళి ఉన్నారట. సినిమా టైటిల్ గ్లింప్స్ వీడియోను ఆవిష్కరించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయనున్నారని తెలుస్తోంది. అయితే, ఈ కార్యక్రమాన్ని అందరూ చూసేందుకు వీలు ఉండేందుకు ప్రముఖ %ఖు% ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనుందట. ఈ అంశం గురించి త్వరలో అధికారికంగా ప్రకటన కూడా రావచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్స్‌తో పాటు మరికొందరు సెలబ్రిటీలు పాల్గొననున్నారని సమాచారం. ఇండియన్ సినిమా చరిత్రలో ఇప్పటివరకు చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి చూపించబోతున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2027 ప్రారంభంలో విడుదల చేయాలని చూస్తోంది.





## ఈ అవార్డ్ నా అభిమానులకు అంకితం



ప్రతిష్టాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్స్‌లో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ-2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపత్తా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.




## బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీపై క్రేజీ అప్‌డేట్..

నటసింహ నందమూరి బాలకృష్ణ వయసు 60 దాటినా కూడా యాక్షన్ మోడ్‌లో దూసుకెళ్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన మరోసారి చాటుకుంటున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ భారీ విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2 సిద్ధమవుతుండగా, బాలయ్య %-% బోయపాటి కాంబినేషన్‌లో ఇది నాలుగో సినిమా కావడం విశేషం. ఈ సినిమా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే, బాలకృష్ణ తదుపరి ప్రాజెక్టు %చీదీఖ% 111 గురించి కొత్త అప్‌డేట్ వెలువడింది. వీర సింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించబోతున్నారు. వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేస్తూ .. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది రేపు వెల్లడించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "రేపు మధ్యాహ్నం 12:01 గంటలకు చరిత్ర యుద్ధభూమి దాని రాణిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. సామ్రాజ్యం రేపు ఆమె గంభీరమైన రాకను చూస్తుంది" అని క్యాప్షన్ జోడించారు. పోస్టర్లో బీభత్సమైన యుద్ధభూమి దృశ్యం, వెనుక వరల్డ్ మ్యాప్‌తో కూడిన లుక్ చూపించారు. ఇది చూసి అభిమానులు ఈ సినిమా చారిత్రాత్మక నేపథ్యంతో రూపొందుతోందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నయనతారను ఈ చిత్రంలో రాణిగా చూడబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దానిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. రేపటి మధ్యాహ్నం అసలు విషయం తెలిసిపోనుంది. ఎస్. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ %చీదీఖ% 111 హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. బాలకృష్ణను మరోసారి ఓ శక్తివంతమైన పాత్రలో చూడబోతున్నామనే ఉత్సాహం అభిమానుల్లో వెల్లివిరుస్తోంది. ఈ సినిమాతో బాలయ్య మరోసారి తనలోని నట విశ్వరూపాన్ని చూపించబోతున్నట్టు అర్థమవుతుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com